నేడు సీఎం చంద్రబాబు రాక
తాళ్లపూడి మండలం మలకపల్లిలో పర్యటన
సర్వం సిద్ధం



ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వార్తలు
మంగళవారం 1 జూలై 2025 | 5





రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం తాళ్లపూడి మండలం మలకపల్లిలో పర్యటించనున్నారు. ఈ మేరకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. గ్రామంలో మొదట చర్మకార కార్మికుడికి సామాజిక పింఛను పంపిణీ చేస్తారు. అనంతరం ప్రజావేదికలో పాల్గొని పి4 కార్యక్రమంలో పాల్గొంటారు.

మలకపల్లిలో సభాప్రాంగణం, అధికారులతో చర్చిస్తున్న మంత్రి కందుల దుర్గేష్

ముఖ్యమంత్రి పర్యటన ఇలా..

రాజమహేంద్రవరం/ తాళ్లపూడి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం ఉదయం 10:30 గంటలకు ఉండవల్లిలోని తన నివాసం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరతారు. కొవ్వూరు మండలం కాపవరంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు 11 గంటలకు చేరుకుంటారు. ఐదు నిమిషాలపాటు ఆయనకు ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలుకుతారు. అక్కడ నుంచి కారులో బయలుదేరి రోడ్డు మార్గాన 11.15 గంటలకు తాళ్లపూడి మండలం మలకపల్లి చేరుకుంటారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేస్తారు. అనంతరం 11.40 నుంచి 1.10 వరకూ మలకపల్లిలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక సమావేశంలో పాల్గొంటారు. అనంతరం కాపవరంలో ఏఎంసీకి చేరుకుని మధ్యాహ్నం 1.20 గంట నుంచి 2 గంటల వరకూ అక్కడ ఏర్పాటుచేసిన కార్‌వాన్‌లో విశ్రాంతి తీసుకుంటారు. తర్వాత 2 గంటల నుంచి సాయంత్రం 3:30 గంటల వరకూ పార్టీ కార్యకర్తల మీటింగ్‌లో పాల్గొంటారు. అక్కడ నుంచి 3.30 గంటలకు హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. కాపవరం నుంచి హెలికాప్టర్‌లో 3:40 గంటలకు బయలుదేరి 4:10 గంటలకు ఉండవల్లిలోని ఆయన నివాసానికి చేరుకుంటారు.



సీఎం చంద్రబాబు భద్రత ఏర్పాట్లపై సూచనలు చేస్తున్న ఎస్పీ



కాపవరంలో హెలిప్యాడ్ ఏర్పాటు

కట్టుదిట్టమైన ఏర్పాట్లు : మంత్రి దుర్గేష్

కొవ్వూరు, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టినట్టు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో ఏర్పాట్లను సోమవారం మంత్రి కందుల దుర్గేష్, కొవ్వూరు ఆర్డీవో రాణిసుస్మిత పరిశీలించారు. సభా ప్రాంగణాన్ని పర్యవేక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కూటమి నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ పి.ప్రశాంతి, జేసీ ఎస్.చిన్నరాముడు, ఆర్.కృష్ణనాయక్, అదనపు ఎస్పీ ఎం.మురళీకృష్ణ, సుబ్బరాజు, డీఎస్పీ జి. దేవకుమార్ పాల్గొన్నారు.

650 మందితో బందోబస్తు : ఎస్పీ

రాజమహేంద్రవరం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు పర్యటన సందర్భంగా మలకపల్లిలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశామని ఎస్పీ నరసింహ కిశోర్ తెలిపారు. మొత్తంగా 650 మంది సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు. పోలీసుల సూచనల మేరకు ప్రజలు సహకరించాలని కోరారు. సమావేశాన్ని ఏర్పాటు చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. భద్రతాపరంగా ఎలాంటి అలసత్వం వహించినా కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు మురళీకృష్ణ, సుబ్బరాజు, అర్జున్, చెంచిరెడ్డి పాల్గొన్నారు.

భూ..బాట



ఎల్‌పీఎం చిక్కు..తొలగేనా ముప్పు

- గత వైసీపీలో రీసర్వేలో తప్పులు
- జాయింట్ ఎల్‌పీఎంలతో చిక్కులు
- 23 వేల జాయింట్ ఎల్‌పీఎంలు
- 56 వేల మంది రైతుల ఇక్కట్లు
- పథకాలు అందక విలవిల
- కూటమి ప్రభుత్వం చొరవ
- కదిలిన అధికార యంత్రాంగం
- నేటి నుంచి క్షేత్రస్థాయిలో సర్వే
- సింగిల్ ఎల్‌పీఎంలపై కసరత్తు
- ఉమ్మడి జిల్లాలో రైతులకు నోటీసులు

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

గత వైసీపీ సర్కారు భూముల రీసర్వే నిర్వాకంతో నానా యాతనలు పడుతున్న అన్నదాతలకు కూటమి ప్రభుత్వం ఊరటనిచ్చింది. అడ్డగోలు సర్వేతో సింగిల్ ఎల్ పీఎంలకు బదులు జాయింట్ ఎల్‌పీఎంల చిక్కులతో నరకయాతనకు గురవుతున్న వారికి న్యాయం చేసేందుకు నడుం బిగించింది. జాయింట్ ఎల్‌పీఎంల స్థానంలో సింగిల్ ఎల్‌పీఎంలు కేటాయించేందుకు నిర్ణయించింది. జగన్ సర్కారు అస్తవ్యస్త విధానం ఫలితంగా పథకాలకు దూరమైన వేలాది రైతులకు త్వరలో మోక్షం కలిగే అవ కాశం ఏర్పడింది. ఉమ్మడి జిల్లాలో 23 వేల జాయింట్ ఎల్‌పీఎంల పరిధిలో 68 వేల ఎకరాలు ఉన్నాయి. దీంతో 56 వేలమంది రైతులు ఏ పథకం అందడంలేదు. క్షేత్రస్థాయిలో జాయింట్ ఎల్‌పీఎంలను సింగిల్ ఎల్‌పీఎంలుగా మార్చేందుకు చిక్కులెదురవుతుండడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. మంగళవారం నుంచి సర్వే చేపట్టాల్సి ఉండడంతో అందుబాటులో ఉన్న రైతులపై దృష్టిసారించాలని నిర్ణయించారు.

రీసర్వే తప్పులపై 42 వేల దరఖాస్తులు

ప్రభుత్వం మారాక నిర్వహించిన గ్రామ సభల్లో 42 వేల మంది వరకు రీసర్వే తప్పులు పరిష్కరించాలని ప్రభుత్వానికి దరఖాస్తులు చేసుకున్నారు. వీటిలో జాయింట్ ఎల్‌పీఎంలు జారీ అయినవి 23,327గా ఇటీవల ప్రభుత్వం గుర్తించింది. ఈ జాయింట్ ఎల్‌పీఎంల వల్ల 56 వేల మంది రైతులు నష్టపోతున్నట్టు తేల్చింది. తూర్పుగోదావరి జిల్లాలో 9,830 జాయింట్ ఎల్‌పీఎంలు కేటాయించి పారేశారు. దీంతో 30,999 ఎకరాలకు సంబంధించి 22 వేల మంది రైతులు ఇరుక్కుపోయారు. కోనసీమ జిల్లా పరిధిలో 9,262 జాయింట్ ఎల్‌పీఎంలు కేటాయించగా వీటి పరిధిలో 28 వేల ఎకరాలకు సంబంధించి 26 వేల మంది రైతులు, కాకినాడ జిల్లా పరిధిలో 4,235 జాయింట్ ఎల్‌పీఎంల పరిధిలో 8 వేల మంది రైతులు ఇరుక్కుపోయారు.

నాడు అస్తవ్యస్తంగా..

ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ,వాణిజ్య భూములకు సంబంధించి ఎన్నో ఏళ్లుగా రెవెన్యూ శాఖ పాత సర్వే రికార్డుల ప్రకారమే లావాదేవీలు కొనసాగేవి. గత వైసీపీ సర్కారు ఈ మొత్తం విధానాన్ని అస్తవ్యస్తం చేసింది. ఉమ్మడి జిల్లాలో 690 గ్రామాల్లో సుమారుగా ఏడు లక్షల ఎకరాలకు పైగా భూములను రీసర్వే చేసింది. అప్పటి సీఎం జగన్ బొమ్మను సర్వేరాళ్లపై ఉంచడం కోసం ఆగమేఘాలపై రీసర్వేను మమ అనిపించేశారు. రైతులు, యజమానులు లేకుండా రీసర్వే పేరుతో ఏకంగా భూముల హద్దులు మార్చేశారు. ఒకరి భూమిని మరొకరి ఖాతాలో చేర్చేశారు. ఎకరం భూమి ఉంటే అందులో 30 సెంట్లు పక్క రైతు ఖాతాలో జమ చేసేశారు. ఇలా ఒకటేంటి వేలాది తప్పులు చేసి రీసర్వే పేరుతో భూముల హద్దులు, హక్కులను మార్చి పారేశారు.

రైతుల నరకయాతన..

రీసర్వే ప్రక్రియలో భాగంగా ఆయా భూ యజమానులకు ఎంత భూమి ఉందని గుర్తించారో ఆయా రైతులకు ఒక్కొక్కరికి ఒక్కో ఎల్‌పీఎం (ల్యాండ్ పార్సిల్ మ్యాప్) కేటాయించాలి. ఇక్కడే అతిపెద్ద తప్పిదం జరిగింది. ఇద్దరి నుంచి నలుగురు రైతులను కలిపేసి జాయింట్ ఎల్‌పీఎం ఇచ్చేశారు. దీనివల్ల ఒక సర్వే నెంబరులో ఉన్న భూమి ముగ్గురు రైతులది అయితే ముగ్గురికి ఒకే ఎల్‌పీఎం నెంబరు కేటాయించేశారు. దీని వల్ల వేలాది మంది రైతులు నరకయాతన పడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, బ్యాంకు రుణాలు ఇలా దేనికి దరఖాస్తు చేసినా అసలు భూమే లేదని కొందరికి, పరిమితికి మించి భూవిస్తీర్ణం ఉందనే కారణంతో మరికొందరికి అర్హుల జాబితాకు ఎక్కలేదు. తీరా అధికారుల వద్దకు తమ భూమి వివరాలతో వెళితే రెవెన్యూ వెబ్‌సైట్‌లో సదరు యజమాని భూసర్వే నెంబరుపై ఇంకో ముగ్గురు రైతులు ఉండడంతో భూహక్కు వివాదం సాకు చూపించారు. ఇలా అనేక మంది రైతులు ఈ విషయంలో రెండేళ్లుగా నర కయాతన పడుతున్నారు. కూటమి ప్రభుత్వం సమస్య పరిష్కారంపై దృష్టి సారించింది. రైతులకు మేలు చేసేలా ఆలోచన చేస్తుంది. సింగిల్ ఎల్‌పీఎం నెంబరు కేటాయించేలా సర్కారు ఆదేశాలు జారీ చేసింది.

5 వేల మంది దరఖాస్తులు..

జాయింట్ ఎల్‌పీఎంల వల్ల వేలాది మంది రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో వీరి వివరాలు పరిశీలించి సింగిల్ ఎల్‌పీఎంలు కేటాయించాలని కొంత కాలం కిందట సీఎం చంద్రబాబు ఆదేశించారు. తద్వారా వీరి ఇక్కట్లు పరిష్కరించడం ద్వారా వివిధ పథకాలకు అర్హులుగా మారుతారని తేల్చారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో సర్వేశాఖ అధికారులు ఫ్లెక్సీలు, దండోరాల ద్వారా ప్రచారం చేయించారు. ఈ మేరకు రూ.500 చెల్లించాల్సి ఉండగా ఇది రైతులకు భారమని గుర్తించిన ప్రభుత్వం రూ.50 మాత్రమే వసూలు చేయాలని ఆదేశించింది. ఈ గడువు సోమవారంతో ముగిసింది. ఇప్పటివరకు 5 వేల మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు.

నేటి నుంచి రంగంలోకి..అయినా..

మంగళవారం నుంచి మండలస్థాయిలో సర్వే, రెవెన్యూ అధికారులు జాయింట్ ఎల్‌పీఎంల పరిశీలన చేపట్టనున్నారు. వీటిని విడదీసి ఎవరి భూమి వారికి కేటాయిస్తూ సింగిల్ ఎల్‌పీఎంలు కేటాయించనున్నారు. ఇలా చేయాలంటే జాయింట్ ఎల్‌పీఎంలో ఎంతమంది భూయజమానులు ఉన్నారో వారందరి ఆమోదంతో ఈ ప్రక్రియ చేపట్టాలి. ఈమేరకు చాలామందికి అధికారులు నోటీసులు పంపినా అసలు స్పందన ఉండడం లేదు. కొందరు యజమానులు ఎక్కడున్నారో తెలియడం లేదు. కొందరైతే నోటీసులకు స్పందించి ప్రస్తుతానికి తమకు సింగిల్ ఎల్‌పీఎం వద్దని కబురు పంపుతున్నారు. దీంతో ఏం చేయాలో అధికారులకు తోచడం లేదు.యజమానులు లేకుండా ఈప్రక్రియ చేప ట్టకూడదు. దీంతో సింగిల్ ఎల్‌పీఎం అవసరమైన రైతులకు ఎలా దీన్ని అందుబాటులో తీసుకురావాలనేదానిపై తర్జనభర్జనలు పడుతున్నారు. సింగిల్ ఎల్‌పీఎం నెంబరు కోసం పోరాడుతున్న రైతులకు మిగిలిన వారి నుంచి సహకారం లేకపోవడంతో న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. అధికారులు ముందుకొస్తున్న కేసులపైనే దృష్టి పెడుతున్నారు.

నేడు పీ4కు శ్రీకారం

- తూర్పులో 66,474 మంది నిరుపేదలు గుర్తింపు
- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా మలకపల్లిలో ఇద్దరికి దత్తత

రాజమహేంద్రవరం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి) : నిరుపేద కుటుంబాలకు సాయం చేయాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు పీ4 సర్వే చేయించిన సంగతి తెలిసిందే. దత్తత తీసుకునేవారిని మార్గదర్శకులుగా పరగణిస్తూ.. ఉన్నతస్థితిలో ఉన్నవారిని ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే కొంత మంది ముందుకు వచ్చినట్టు సమాచారం. జిల్లాలో పి4 సర్వే కింద 66,474 మంది నిరుపేదలు ఉన్నట్టు గుర్తించారు. ఆయా కుటుంబాలకు దాతల సాయంతో తోడ్పాటు అందిస్తారు. కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లిలో మంగళవారం సీఎం చంద్రబాబునాయుడు పి4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. దీనిలో భాగంగా రెండు కుటుంబాలను ఇద్దరికి దత్తత ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా కొందరితో ముఖాముఖీ మాట్లాడతారు. జిల్లాలో మండలాల వారీ పి4 కుటుంబాల వివరాలిలా ఉన్నాయి. అనపర్తిలో 1429, బిక్కవోలులో 2639, చాగల్లులో 2009, దేవరపల్లిలో 3919, గోకవరంలో 2966, గోపాలపురంలో 3445, కడియంలో 3367, కోరుకొండలో 2594, కొవ్వూరు రూరల్‌లో 2860, కొవ్వూరు అర్బన్‌లో 800, నల్లజర్లలో 3998, నిడదవోలు రూరల్ 2175, నిడదవోలు అర్బన్ 9280, రాజమహేంద్రవరం రూరల్ 5579, రాజానగరం 6041, రంగంపేట 3205, సీతానగరం 3064, తాళ్లపూడి 1417, ఉండ్రాజవరం 2346 కుటుంబాలు ఉన్నాయి.



తాతపూడి ఇసుక ర్యాంపును పరిశీలిస్తున్న జేసీ నిషాంతి, రీజనల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం

తాతపూడి ఇసుక ర్యాంపులో విజిలెన్స్ తనిఖీలు

- నదీగర్భంలో ఇసుక తవ్వకాలపై అక్టోబరు 15 వరకు నిషేధం : కలెక్టర్
- పరిమితికి మించి తవ్వకాలు చేసిన తాతపూడి ర్యాంపు పరిశీలించిన జేసీ

అమలాపురం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): గోదావరి నదీ గర్భాల్లో అక్రమ తవ్వకాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ హెచ్చరించారు. జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలపై పటిష్ట నిఘా విజిలెన్స్ కొనసాగుతుందన్నారు. జిల్లాలో పర్యావరణ నిబంధనల మేరకు జూన్ 1 నుంచి అక్టోబరు 15వరకు నదీగర్భంలో ఇసుక తవ్వకాలను నిలిపివేసి ప్రతీ నియోజకవర్గంలో ఇసుకను నిల్వ కేంద్రాల్లో ద్వారా సిద్ధంచేసినట్టు తెలిపారు. ఇసుక తవ్వకాలు నిర్వహించకుండా గత మే 31 నుంచి ఇసుక రీచ్‌లకు వెళ్లే మార్గాలను కట్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కాగా కపిలేశ్వర మండలం తాతపూడిలో ఇసుక తవ్వకాలకు ఇచ్చిన అనుమతులకంటే ఎక్కువ పరిణామంలో ఇసుక రీచ్‌లలో తవ్వకాలు అక్రమంగా చేస్తున్నారనే అంశంపై జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతిలో ఆధ్వర్యంలో రీజనల్ విజిలెన్స్ స్క్వాడ్ తనిఖీ నిర్వహించింది. బిల్లుల పరిశీలన, ఇసుక విక్రయాల రికార్డులను పరిశీలించారు. నదీ గర్భంలో ఇసుక తవ్వకాలను ఎట్టి పరిస్థితుల్లోను నిషేధిత సమయాల్లో చేపట్టకూడదని జేసీ నిషాంతి హెచ్చరించారు. భవన, సీసీ రోడ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుకను డంపింగ్ యార్డుల నుంచి మాత్రమే సరఫరా చేస్తారని, ఏ అవసరానికైనా అక్కడి నుంచే ఇసుక తీసుకువెళ్లాలని జేసీ సూచించారు. ర్యాంపు తనిఖీలో భూగర్భ గనుల శాఖ సహాయ సంచాలకుడు ఎల్.వంశీధర్‌రెడ్డి, ఆర్డీవో డి.అఖిల, తహశీల్దార్ డి.శ్రీనివాస్, రీజనల్ విజిలెన్స్ స్క్వాడ్ (ఏలూరు) ఏజీ కిశోర్‌బాబు, రాయల్టీ ఇనస్పెక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు.

జడ్పీ స్థాయి సంఘానికి సమాచారంతో సిద్ధంకండి

కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం,జూన్30(ఆంధ్రజ్యోతి): కాకినాడలో బుధవారం జరిగే జిల్లా పరిషత్ స్థాయి సంఘ సర్వసభ్య సమావేశానికి ప్రతీ జిల్లా అధికారి పూర్తి సమాచారంతో హాజరు కావాలని కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లాస్థాయి అధికారులతో సమావేశంలో నిర్వహించారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశ నిర్వహణపై ఆయన సమీక్షించారు. సమగ్ర సమాచారంతో జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశానికి హాజరై గౌరవ సభ్యులు కోరిన సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత జిల్లా శాఖ అధికారులపై ఉందని పేర్కొంటూ ఇందుకు సన్నద్ధంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రేపటి నుంచి సుపరిపాలనలో తొలి అడుగు!

- ఏడాది పాలన నేపథ్యంలో ప్రజల్లోకి టీడీపీ
- కరపత్రాల పంపిణీ ద్వారా ఇంటింటి ప్రచారం
- జిల్లాలో పాలకుల తీరుపై ప్రశ్నావళి
- బూత్‌ల వారీగా సమాచార సేకరణ
- మై టీడీపీ యాప్ ద్వారా అప్‌లోడ్

(అమలాపురం-ఆంధ్రజ్యోతి)

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఏడాది పాలన పూర్తిచేసుకున్న నేపథ్యంలో సుపరిపాలన 'తొలి అడుగు' పేరుతో ప్రజల్లోకి వెళుతోంది. ఇందులోభాగంగా జిల్లాలో ఉన్న ప్రజాప్రతినిధుల పనితీరుకు ఈ డోర్ టూ డోర్ క్యాంపెయిన్ అద్దంపట్టనుంది. బుధవారం నుంచి జిల్లావ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ తొలి అడుగు పేరుతో ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో ప్రజలకు అందిన సంక్షేమ లబ్ధి, అభివృద్ధిపై ఆరా తీస్తారు. రాగల రోజుల్లో కూటమి ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలను కూడా నమోదు చేయనున్నారు. ప్రతీ ఇంటికీ వెళ్లి ఆ కుటుంబ సభ్యులతో మమేకం కావడంతోపాటు టీడీపీ ప్రత్యేకంగా రూపొందించిన 'మై టీడీపీ' యాప్ ద్వారా సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేసేవిధంగా కేడర్‌కు టీడీపీ నాయకత్వం ఇప్పటికే దిశానిర్దేశం చేసింది. ఈ యాప్ పనితీరుకు సంబంధించి నియోజకవర్గాల వారీగా కేడర్‌కు శిక్షణ కూడా ఇస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి ఏడాది పాలన పూర్తి చేసుకున్నారు. ప్రజల్లో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై వారిలో ఉన్న సంతృప్తి, అసంతృప్తుల స్థాయిని తెలుసుకునే లక్ష్యంతో డోర్‌టూడోర్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టింది. ఇందుకోసం పార్టీ అధిష్ఠానం నుంచి నియోజకవర్గాల వారీగా ఆయా ప్రాంతాలను లబ్ధిదారులకు చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పథకాల అమలును తెలియచేసే విధంగా కరపత్రాలను పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలతోపాటు పార్టీ కేడర్ అంతా పాల్గొనాల్సిందిగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఇప్పటికే ఆదేశాలిచ్చారు. ఈమేరకు అమరావతి కేంద్రంగా రెండు రోజుల వర్క్ షాపును కూడా ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేసిన సంక్షేమ పథకాలు, సాధించిన విజయాలు, కూటమి ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాల గురించి డోర్ టూ డోర్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ తొలి అడుగులో ఆయా ప్రాంతాలకు చెందిన బూత్ ఇన్‌చార్జిలు, యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జిలు, మండల, పట్టణ పార్టీల అధ్యక్షులు, గ్రామ పార్టీల అధ్యక్షులు, కేఎస్ఎస్ సభ్యులు ప్రతీ ఒక్కరు బాధ్యతగా వారికి నిర్దేశించిన ఇళ్లను సందర్శించి డోర్ టూ డోర్‌ను విజయవంతం చేయాల్సి ఉంది. ప్రతీ ఇంటినీ నమోదు చేయడానికి తెలుగుదేశం పార్టీ రూపొందించిన మై టీడీపీ అనే యాప్‌ను ఉపయోగించాలి. దీనికోసం ప్రశ్నావళిని సైతం రూపొందించింది. సమస్యలు చెప్పేవారి మొబైల్ నంబరుతోపాటు వారి సమస్యను ఇందులో నమోదు చేయాలి.

మై టీడీపీ యాప్ పనితీరు..

జిల్లాలో బుధవారం నుంచి ప్రారంభమయ్యే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి 'మై టీడీపీ' యాప్ కీలకం కానుంది. ఏదైనా నియోజకవర్గంలోని సదరు బూత్ మెంబరు పరిధిలో ఉండే కుటుంబాల వారి సమాచారం యాప్‌లో నమోదై ఉండాలి. ఆ ఇంటిని సందర్శించినప్పుడు వారితో కొద్దిసేపు ముచ్చటించి వారి నుంచి ప్రభుత్వ పాలనా తీరుపై ప్రశ్నావళి, రానున్న రోజుల్లో ప్రభుత్వం చేపటాల్సిన కార్యక్రమాలపై సమాచారం సేకరించి ఈ యాప్‌లో కుటుంబ ఫొటో సహా అప్‌లోడ్ చేయాలి. ప్రతీ బూత్ నుంచి రోజుకి 50 కుటుంబాల సమాచారమే అప్‌లోడ్ చేయడానికి వీలు ఉంటుంది. ప్రతీ ఇంటినీ సందర్శించిన మూడు నిమిషాల తర్వాత మరో ఇంటికి వెళ్లి వారి సమాచారం అప్‌లోడ్ చేయాలి.

జిల్లా వినియోగదారుల రక్షణ మండలి ఏర్పాటు : జేసీ

అమలాపురం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): వినియోగదారుల హక్కుల రక్షణకు నూతనంగా ఏర్పడిన జిల్లా వినియోగదారుల రక్షణ మండలి ప్రజల హక్కులను కాపాడేందుకు తోడ్పాటు అందిస్తుందని జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి అన్నారు. సోమవరం కలెక్టరేట్‌లో జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యులతో ఆమె సమావేశాన్ని నిర్వహించారు. రక్షణ మండలి విధివిధానాలపై అవగాహన పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ఏర్పడిన తరువాత కొత్తగా ఈ మండలిని ఏర్పాటు చేయడం జరిగిందని.. వస్తువులు, సేవల నాణ్యతా సామర్థ్యం, స్వచ్ఛత, ధర ప్రమాణం తెలుసుకునే హక్కుతోపాటు వ్యాపారంలో అనుచిత పద్ధతుల బారిన పడకుండా వినియోగదారులను కాపాడాల్సిన బాధ్యత కమిటీ సభ్యులపై ఉందన్నారు. చౌక ధరల దుకాణాలు, పెట్రోలు బంకులు, ఎల్‌పీజీ ఏజెన్సీలు, ఆరోగ్య సంరక్షణ రంగంలోని ఆసుపత్రులు, డయాగ్నోస్టిక్ సెంటర్లు చేస్తున్న దోపిడీలను అరికట్టి పారదర్శకమైన నాణ్యమైన సేవలు అందేలా మండలి పనిచేస్తుందని జేసీ అన్నారు. తూనికలు, కొలతల వ్యత్యాసాల్ని నివారించాలని, హోటళ్లు, రెస్టారెంట్లపై నియంత్రణ, కాలుష్య కారక ఆరోగ్య సమస్యల పట్ల, తాగునీరు సరఫరా పట్ల, నాణ్యమైన విద్యుత్ సరఫరా వంటి అంశాలపై మండలి కృషిచేయాలని కోరారు. జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్, పౌరసరఫరాల మేనేజర్ పి.శ్రీనివాస్, వినియోగదారుల ఫోరం సభ్యులు అరిగెల బలరామమూర్తి, ఆదిత్య కిరణ్ పాల్గొన్నారు.




కలెక్టరేట్‌లో అర్జీదారుల సమస్యలు వింటున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అర్జీదారులకు భరోసా కల్పించేలా సమస్యలు పరిష్కరించాలి : కలెక్టర్

కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌లో 250 వినతుల స్వీకరణ

అమలాపురం టౌన్, జూన్30(ఆంధ్రజ్యోతి): అర్జీదారులకు భరోసా కల్పించేవిధంగా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్‌తోపాటు జేసీ టి.నిషాంతి, డీఆర్వో బీఎల్ఎన్ రాజకుమారి, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, ఎస్‌డీసీ కృష్ణమూర్తి, డీఎల్‌డీవో రవీంద్ర, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి 250 అర్జీలను స్వీకరించారు. నిర్ణీత గడువులోగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ కార్తీక్‌రెడ్డి, డీపీవో డి.శాంతలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ సీహెచ్ఎన్వీ కృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ పి.రామకృష్ణారెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.దుర్గారావుదొర, డీఎస్వో ఉదయభాస్కర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



జిల్లా పోలీసు కార్యాలయంలో అర్జీదారుల సమస్య వింటున్న ఎస్పీ కృష్ణారావు

ఎస్పీ కార్యాలయంలో 32 అర్జీలు

అమలాపురం టౌన్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి సత్వర న్యాయం అందించేలా క్షేత్రస్థాయిలో పోలీసు అధికారులు పనిచేయాలని ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వారి సమస్యలను ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకుని అర్జీలను స్వీకరించారు. కుటుంబ కలహాలు, భూవివాదాలు, ఇతర సమస్యలపై 32 అర్జీలను స్వీకరించారు.

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★



లుంగీ కట్టు.. మాస్ లుక్!

కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా జంటగా జైన్స్ నాని తెరకెక్కిస్తోన్న చిత్రం 'కె-ర్యాంప్'. హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బేనర్లపై రాజేశ్ దండా, శివ బొమ్మకు నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. కిరణ్ అబ్బవరం లుంగీ కట్టులో మాస్, క్లాస్ కలసిన మేకోవర్‌లో ఆకట్టుకుంటున్నారు. బ్యాక్‌గ్రౌండ్‌లో మందు బాటిల్స్‌తో డిజైన్ చేసిన లవ్ సింబల్ కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. ఈ దీపావళికి విడుదల చేసేందుకు చిత్రబృందం సిద్ధమవుతోంది.

ఓటీటీలోకి 'తల్లి మనసు'



కమల్ కామరాజు, సాత్విక్, రచిత మహాలక్ష్మీ ప్రధాన పాత్రల్లో ముత్యాల సుబ్బయ్య తెరకెక్కించిన చిత్రం 'తల్లి మనసు'. ముత్యాల అనంత కిశోర్ నిర్మించారు. ఇటీవలె చిత్రం విడుదలైంది. తాజాగా, ఈ సినిమా ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లోకి అందుబాటులోకి వచ్చిందని మేకర్స్ తెలిపారు.



పూజతో ప్రారంభం

తమిళ నటుడు విజయ్ సేతుపతి కథానాయకుడిగా పూరి జగన్నాథ్ ఓ చిత్రాన్ని తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. సోమవారం ఈ చిత్రాన్ని పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు మేకర్స్. విజయ్‌కుమార్, సంయుక్త, టబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఛార్మీ కౌర్ సమర్పణలో పూరి జగన్నాథ్, జేబీ నారాయణరావు కొండ్రోల్లా సంయుక్తంగా సినిమాను నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రేక్షకులకు విభిన్నమైన అనుభూతిని ఈ సినిమా ద్వారా అందిస్తామని మేకర్స్ పేర్కొన్నారు. ఈ నెల నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుంది.

సున్నితమైన హాస్యంతో...



హీరో రాణా దగ్గుబాటి తన నిర్మాణ సంస్థ స్పిరిట్ మీడియా బ్యానర్‌పై రూపొందిస్తున్న చిత్రం 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. నూతన దర్శకురాలు ప్రవీణ పరుచూరి తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా గురించి మేకర్స్ మాట్లాడుతూ "సున్నితమైన హాస్యంతో నిండిన చిత్రమిది. అందర్నీ ఆలోచింపజేస్తుంది. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుంది" అని తెలిపారు. ప్రస్తుతం ఈ చిత్రం నిర్మాణ దశలో ఉంది.

కథలో భిన్న కోణాలుంటాయి

- శ్రీరామ్ వేణు



"తమ్ముడు' సినిమాలో కుటుంబ భావోద్వేగాలు, భిన్న కోణాలు ఉంటాయి. ట్రైలర్‌లో కథ ఎలా ఉండబోతుందో చెప్పాం' అని అన్నారు దర్శకుడు శ్రీరామ్ వేణు. నితిన్ హీరోగా ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'తమ్ముడు'. దిల్ రాజు, శిరీష్ నిర్మించారు. ఈ శుక్రవారం థియేటర్లలో విడుదలవుతున్న సందర్భంగా శ్రీరామ్ వేణు మీడియాతో మాట్లాడుతూ 'ఈ చిత్రానికి సెన్సార్ వాళ్లు కొన్ని కట్స్ చెప్పారు. మేము ఆ కట్స్ వద్దనుకున్నాం. సినిమాలో హీరోతోపాటు ఐదుగురు మహిళా క్యారెక్టర్లు బలంగా ఉంటాయి. 'విక్రమ్'లో కమల్ హాసన్ పాత్ర కథలో ఎలా ట్రావెల్ అవుతుందో అలా ఈ చిత్రంలోనూ ఉంటుంది. ఆర్చరీని కథలో చేర్చాలని చాలా సార్లు అనుకున్నాం. 'తమ్ముడు'లో కుదిరింది. ఆర్చరీ ట్రైనర్‌తో నితిన్‌కు 15 రోజులు శిక్షణ ఇప్పించాం. కథలో ప్రధానంగా బ్రదర్ సిస్టర్ సెంటిమెంట్ ఉన్నా అనేక కోణాల్లో మూవీ సాగుతుంది. 'కాంతారా' చూశాక సప్తమి గౌడ మా మూవీలోని క్యారెక్టర్‌కు బాగుంటుందని అనిపించి తీసుకున్నాం. మ్యూజిక్ డైరెక్టర్ అజనీష్ లోకనాథ్ మంచి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇచ్చారు.

ఓ దినపత్రికలో వచ్చిన ఆర్టికల్ స్ఫూర్తితో 'తమ్ముడు' కథను సిద్ధం చేసుకున్నా. కథ విని దిల్‌రాజు గారు బడ్జెట్ గురించి ఆలోచించకుండా నిర్మించారు. ఈ కథకు సరిపోయే హీరో కోసం వెతికాం. నితిన్ బాగుంటాడని తీసుకున్నాం. లయ పాత్ర కోసం ఒకప్పటి స్టార్ హీరోయిన్‌కి కథ చెప్పాం. ఆమెకు కథ, క్యారెక్టర్ నచ్చింది. కానీ ఆమె వ్యక్తిగత కారణాల వల్ల నటించలేదు. అయితే మరోసారి ఇలాంటి క్యారెక్టర్ వస్తే తప్పకుండా నటిస్తానని చెప్పారు. నా ప్రతి సినిమా ఒక కొత్త జానర్‌లో ఉంటుంది. నేనెప్పుడూ జానర్ రిపీట్ చేయలేదు. నా స్క్రిప్ట్‌లో ఫిమేల్ క్యారెక్టర్లకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఇప్పటి దాకా అలా చేస్తూ వచ్చాను. తరవాత సినిమాకు ఎలా ఉంటుందో ఇప్పుడే చెప్పలేను' అని అన్నారు.

అల్లరి నరేశ్ 'ఆల్కహాల్'



హాస్య చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్న అల్లరి నరేశ్, వైవిధ్యభరితమైన చిత్రాలతోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. అదే కోవలో మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడం కోసం సీతార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చేతులు కలిపారు. 'ఫ్యామిలీ డ్రామా' ఫేమ్ మెహర్ తేజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు 'ఆల్కహాల్' అనే టైటిల్ ఖరారు చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. కాగా, అల్లరి నరేశ్ సరసన రుహాని శర్మ కథానాయికగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు చిత్రబృందం పేర్కొంది.

కాకినాడ బీచ్ పార్క్‌కు యుద్ధ ట్యాంకర్

ఇనుముతో తయారు చేసిన వెంకటరాయపురం యువకుడు



నాగేంద్ర తయారు చేసిన యుద్ధ ట్యాంకర్

కొత్తపల్లి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం కొమరగిరి శివారు వెంకటరాయపురానికి చెందిన పంపన నాగేంద్ర చెక్కతో తయారు చేసిన యుద్ధ ట్యాంకర్‌ను కాకినాడ బీచ్ పార్క్‌లో పర్యాటకుల వీక్షణ కోసం ఏర్పాటు చేస్తున్నారు. నాగేంద్రకు చిన్నతనం నుంచే మిలటరీలో చేరి దేశానికి సేవా చేయాలన్న కోరిక ఉండేది. 2019లో పదో తరగతిలో ఉండగా అతడు చెక్కతో యుద్ధ ట్యాంకర్‌ను తయారు చేశాడు. అదే ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం నాడు మిలటరీ దుస్తులు ధరించి చెక్కతో తయారుచేసిన యుద్ధ ట్యాంకర్‌ను ప్రదర్శించి మన్ననలను పొందాడు. ఆ ఏడాది చివర్లో మరో యుద్ధ ట్యాంకర్ తయారుచేసి కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రదర్శించి ఎస్పీ మన్ననలతో పాటు నగదు బహుమతి అందుకున్నారు. ఎస్పీ కార్యాలయంలో చెక్క యుద్ధ ట్యాంకర్ ప్రదర్శన చూసిన కాకినాడ బీచ్ పార్క్ ప్రతినిధులు సీహెచ్ రామారావు, ఎస్.రాజశేఖర్.. నాగేంద్రకు మరో ట్యాంకర్ తయారు చేసేందుకు అవకాశం కల్పించారు. అందుకు రూ.1.80 లక్షలు ఇచ్చారు. అన్ని హంగులతో తయారు చేసిన యుద్ధ ట్యాంకర్‌ను నాగేంద్ర వెంకటరాయపురం నుంచి కాకినాడ బీచ్ పార్క్‌కి సోమవారం తరలించేందుకు సిద్ధమయ్యాడు. తాను మిలటరీలో చేరడానికి అవకాశం లేకపోయినా యుద్ధ ట్యాంకర్లు తయారు చేసేందుకు అవకాశం కల్పిస్తున్న వారందరికీ నాగేంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీ నేత కోనేరు మురళీకి పుత్రవియోగం

కూటమి నేతలు, ప్రముఖుల దిగ్భ్రాంతి



కోనేరు మురళీని ఓదార్చుతున్న మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 30(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం ప్రముఖులు, టీడీపీ నేత కోనేరు మురళీకృష్ణసాయి తనయుడు కోనేరు సుస్మంత్ వెంకట్(26) ఆకస్మిక మృతిచెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వెంకట్ సోమవారం మృతిచెందారు. ఈ పరిణామంతో నగరంలోని కూటమి నాయకులు, ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు, ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీటీడీ బోర్డు సభ్యుడు అక్కిన శివ కోటేశ్వరావు, మాజీ ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, రౌతు సూర్యప్రకాశరావు, గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ, నున్న తిరుమలరావు, డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్, జక్కంపూడి గణేష్, శ్రిఘాకోళ్లపు శివరామసుబ్రహ్మణ్యం, పంతం కొండలరావు, బొల్లినేని సీతవో రామ్మోహనరావు, కాశి నవీన్‌కుమార్, రెడ్డి మణేశ్వరరావు, వాసిరెడ్డి బాబి, నున్న కృష్ణ, ఉప్పులూరి సత్యానారాయణ, కురుకూరి కిషోర్, బొప్పన అచ్యుత్, గుణ్ణం చంద్రమౌళి తదితర ప్రముఖులు కోనేరు మురళీ నివాసానికి చేరుకుని వెంకట్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తమ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మంత్రి దుర్గేష్.. మురళీని ఓదార్చారు. మధ్యాహ్నం నగరంలో వెంకట్ అంతిమయాత్ర సాగింది. వేలాది మంది పాల్గొన్నారు. కోటిలింగాల కైలస భూమిలో అంత్యక్రియలు నిర్వహించారు.

అనపర్తిలో న్యాయవాదులు విధుల బహిష్కరణ

బిక్కవోలు పోలీసుల తీరుకు నిరసన



అనపర్తిలో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

అనపర్తి, జూన్ 30(ఆంధ్రజ్యోతి): అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించారు. బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో న్యాయవాది పినిపే వెంకట రామకృష్ణపై పంచాయతీ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదుకు కేసు నమోదు చేసిన బిక్కవోలు పోలీసులు కౌంటర్ కేసుగా రామకృష్ణ భార్య ఇచ్చిన ఫిర్యాదుపై కేసును నమోదు చేయకుండా కాలయాపన చేస్తున్నారని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు మేడపాటి రవిషణ్ముఖరెడ్డి మాట్లాడుతూ ఇటీవల పందలపాకలోని తమ వీధిలో చెత్త తొలగించకపోవడంపై పారిశుధ్య కార్మికులను న్యాయవాది వెంకటరామకృష్ణ ప్రశ్నించారు. దీంతో ఈ అంశాన్ని పోలీసు కేసు వరకు తీసుకెళ్లారని, అక్కడ జరిగిన అంశంపై రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదును బిక్కవోలు ఎస్ఐ వి.రవిచంద్రకుమార్ పట్టించుకోలేదని ఆయన తీరుకు నిరసనగా సోమవారం అనపర్తి, ఆలమూరు, రామచంద్రపురం న్యాయస్థానాల వద్ద బార్ అసోసియేషన్ ప్రతినిధులు విధులను బహిష్కరించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

అడ్వకేట్ భార్య ఫిర్యాదుపై కేసు

బిక్కవోలు, జూన్ 30(ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక గ్రామ కార్యదర్శిపై అదే గ్రామానికి చెందిన అడ్వకేట్ పినిపే రామకృష్ణ భార్య సునీత ఇచ్చిన ఫిర్యాదుపై ఆదివారం రాత్రి కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వి.రవిచంద్రకుమార్ సోమవారం తెలిపారు. తమ ఏరియాలో పారిశుధ్య పనులు సక్రమంగా చేయడం లేదని సునీత భర్త రామకృష్ణ పలుమార్లు పంచాయతీకి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 26న అడ్వకేట్ ఇంటి ముందు ఉన్న చెత్తను తొలగించడానికి పారిశుధ్య సిబ్బంది వచ్చి ఇంటిలో వున్న సునీతతో అసభ్యకరంగా మాట్లాడారు. బయటకు రమ్మని చెత్త ఫొటోలు పేరుతో ఆమెను ఫొటోలు తీయగా.. సునీత ఫొటోలు డిలీట్ చేయమనడంతో ఆమెను దుర్భాషలు ఆడారు. సెక్రటరీ చెబితే చెత్త తీస్తామని చెప్పి వెళ్లిపోయారు. దాంతో అడ్వకేట్ రామకృష్ణ సెక్రటరీని అడగగా ఆయన జవాబు చెప్పకపోవడంతో వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వివరించారు.

ఉమ్మడి జిల్లాలో ఆర్పీలకు

1,004 ట్యాబ్‌లు

కార్పొరేషన్(కాకినాడ), జూన్ 30(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో పని చేస్తున్న ఆర్పీలకు, సిబ్బందికి, కమ్యూనిటీ ఆర్గనైజర్లకు మొత్తం 1,004 ట్యాబ్‌లు అందజేశారు.కాకినాడ జిల్లాకు 433, అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు 133, తూర్పుగోదావరి జిల్లాకు 320 ట్యాబ్‌లను ఆర్పీలకు అందజేయగా మిగిలిన 118 ట్యాబ్‌లు ఆయా జిల్లాల్లోని సిబ్బందికి, కమ్యూనిటీ ఆర్గనైజర్లకు అందించినట్లు మెప్మా పీడీ ప్రియంవద తెలిపారు.

ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం

ధవళేశ్వరం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): గోదావరికి వరదలు సీజన్ ప్రారంభం కావడంతో వరద సమాచారం అందజేయడానికి ధవళేశ్వరం హెడ్ వర్క్స్ డివిజన్ల 24గంటలు పని చేసే విధంగా ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు హెడ్ వర్క్స్ ఈఈ జి.శ్రీనివాసరావు తెలిపారు.వరద సమాచారం అవసరమైన వారు 0883 2417066 ల్యాండ్‌లైన్ నెంబర్లో సంప్రదించి వరద సమాచారాన్ని తెలుసుకోవచ్చన్నారు. జూలై నుంచి సెప్టెంబరు వరకు ఈ కంట్రోల్ రూమ్ పని చేస్తుందన్నారు.

ప్రజారోగ్యంలో గ్రామీణ వైద్యులు

భాగస్వాములవ్వాలి

కాకినాడ సిటీ, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టే ప్రజారోగ్య కార్యక్రమాల్లో గ్రామీణ వైద్యులు భాగస్వాములు కావాలని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, కాకినాడ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు కోరారు.కాకినాడలోని సోమవారం ఆయన అధ్యక్షతన ఆర్ఎంపీల సర్వసభ్య సమావేశం జరిగింది.జీజీహెచ్ అనస్తీషియా హెచ్‌వోడీ డాక్టర్ ప్రసన్నకుమార్, ఆర్థోపెడిక్ బొండా సూర్యారావు, చెస్ట్ ఫిజీషియన్ ముత్తా వంశీకృష్ణ, డెంటల్ స్పెషలిస్ట్ చైతన్య విచ్చేసి మాట్లాడారు. సీఎంఈ సెమినార్ నిర్వహించారు. పలువురు వైద్యులు, ప్రాక్టీషనర్లను సత్కరించారు.

మలకపల్లి హైస్కూల్లో మధ్యాహ్న భోజనం భేష్

'తూర్పు' కలెక్టర్ ప్రశంస



స్కూల్లో భోజనం చేస్తున్న కలెక్టరు ప్రశాంతి, ఆర్డీవో సుస్మిత, జేసీ చిన్నరాముడు

తాళ్లపూడి, జూన్ 30(ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం మలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం చాలా బాగుందని కలెక్టరు పి.ప్రశాంతి ప్రశంసించారు. సోమవారం పాఠశాలకను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టరు మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న తీరును పరి శీలించారు. సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. భోజనం చాలా బాగుందన్నారు. ప్రతిరోజూ ఇలాగే ఉంటుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు, ఆర్డీవో రాణీ సుస్మిత కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టరు విద్యార్థులతో ముచ్చటించారు. భవిష్యత్‌లో ఏమి కావాలని అనుకుంటున్నారంటూ కుశల ప్రశ్నలు వేశారు. విద్యార్థులు కూడాఅంతే ఉత్సాహంతో సమాధానాలిచ్చారు. కార్యక్రమంలో డీఈవో కె.వాసుదేవరావు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

46 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు..



రాజమహేంద్రవరం మునిసిపల్ హైస్కూలు 1975-76 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు

రాజమహేంద్రవరం కల్చరల్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక గోదావరి పుష్కరాల రేవు పక్కనున్న మునిసిపల్ హైస్కూలు 1975-76 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం సాయంత్రం గౌతమ్ ఘాట్‌లోని టీచర్స్ అసోసియేషన్ హాలులో సందడిగా జరిగింది. పూర్వ విద్యార్థులు లక్కోజు వీరభద్రరావు, ఏఎన్‌వీ ప్రసాద్ ఆధ్వర్యంలో 46 సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆనాడు తరగతి గదుల్లో చేసిన అల్లరి చేష్టలు, మధురానుభూతులను జ్ఞాపకం చేసుకుని రోజంతా ఆనందంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు రుక్మాబాయి, బీకేడీ స్వరాజ్యలక్ష్మి, విశ్వనాథ భవానీ శంకరం, గొర్రెల వెంకట రామకృష్ణలను ఘనంగా సత్కరించారు. వివిధ నగరాలు, పట్టణాల్లో స్థిరపడిన 45 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమం పూర్వ విద్యార్థులు పి.రాము, నీలం శ్రీనివాస్, కత్తుల పెరుమాళ్లరాజు, పుత్రేవు ప్రసాద్, కొల్లూరి ప్రసాద్, గట్టుపల్లి సత్యనారాయణ, బోడా వి.ఆనంద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

'నూరు శాతం సబ్సిడీతో విత్తనాలు, ఎరువులివ్వాలి'



సమావేశంలో మాట్లాడుతున్న టాన్యా

రంపచోడవరం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ, పేద రైతాంగానికి నూరు శాతం సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు, వడ్డీలేని రుణాలు ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) జాతీయ అధ్యక్షురాలు పి.టాన్యా కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఏఐకేఎంఎస్, న్యూడెమోక్రసీ డివిజన్ కార్యవర్గం ఆధ్వర్యంలో బహిరంగ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా టాన్యా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో రైతులు, కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలానికి అందజేశారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు మడకం జోగమ్మ, వింజమళ్ళ చిట్టిబాబు, కుంజా దూలయ్య, పల్లాల లచ్చిరెడ్డి, కత్తుల బాలురెడ్డి, ఐ.వి.రమణ, పీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి పల్లాల అనసూయ, పల్లాల ధర్మారెడ్డి, సర్పంచ్ పల్లాల ఆదిలక్ష్మి, వలసవాడ కాంతమ్మ, అన్నిక పండమ్మ, పల్లాల సుగ్గిరెడ్డి, పల్లాల రాజారెడ్డి పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా..

కాకినాడలో పూరీ జగన్నాథుడి రథ యాత్ర

అధికసంఖ్యలో హాజరైన భక్తులు

కార్పొరేషన్ (కాకినాడ), జూన్ 30 (ఆంధ్రజ్యోతి): పూరీ జగన్నాథుడి రథ యాత్ర సోమవారం కాకినాడలో అంగరంగ వైభవంగా జరిగింది. హరినామ సంకీర్తనలు, యువతుల కోలాట భజనలు, యువకుల డప్పు వాయిద్యాలతో వేలాది మంది రథం వెంట సాగారు. ఇస్కాన్ కాకినాడ శాఖ బాధ్యులు అనంత శేష దాస్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం మధురానగర్‌లోని గోకులం ప్రాంగణం వద్ద జగన్నాథుడు, సుభద్ర, బలరాముడు కొలువైన రథాన్ని ఇస్కాన్ రాజమహేంద్రవరం శాఖ బాధ్యులు సత్య గోపీనాథ్ ప్రభూజీ ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. మెహర్‌నగర్, భానుగుడి కూడలి, మెయిన్‌రోడ్డు, దేవాలయం వీధి, గోల్డ్ మార్కెట్ సెంటర్, సినిమా రోడ్డు మీదుగా సూర్యకళామందిరం వద్దకు చేరుకుంది. ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో ప్రశాంతంగా సాగింది. రాత్రి సూర్యకళా మందిరంలో జగన్నాథుడు, సుభద్ర, బలరాములకు జరిపిన ప్రత్యేక పూజలను తిలకించేందుకు భక్తులు అశేష సంఖ్యలో తరలివచ్చారు. పూజల అనంతరం విశేష హారతులు ఇచ్చారు. పూరీ జగన్నాథుడి వైభవాన్ని, మహిమలను సత్య గోపీనాథ్ ప్రభూజీ ప్రవచించారు. ఇస్కాన్ కాకినాడ బాధ్యులు అనంత శేషదాస్ మాట్లాడుతూ పూరీలో జరిగే రథోత్సవ అనుభవం, స్వామి కరుణ కటాక్షాలు కలగాలనే సంకల్పంతోనే ఇక్కడ రథోత్సవం నిర్వహించామన్నారు. విందు ప్రసాదాన్ని వందలాది మందికి పంపిణీ చేశారు.



పూరీ జగన్నాథుడి రథాన్ని లాగుతున్న భక్తులు



డప్పులు వాయిస్తున్న యువతులు



రథంలో జగన్నాథుడు, సుభద్ర, బలరాములు

సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్‌గా రాజారావు



బాధ్యతలు స్వీకరిస్తున్న రాజారావు

మోతుగూడెం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): చింతూరు మండలం మోతుగూడెంలో సోమవారం ఏపీ జెన్కో సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్‌గా కె.వెంకట రాజారావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. విజయవాడ విద్యుత్ సౌధాల సూపరింటిండెంట్ ఇంజనీర్‌గా పని చేస్తూ పదోన్నతిపై ఏపీ జెన్కో లోయర్ సీలేరుకు వచ్చారు. సూపరింటిండెంట్ ఆఫ్ ఇంజనీర్ చిన్న కామేశ్వరరావు, ప్లాంట్ మేనేజర్ భీమవరపు బాలకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వరప్రసాద్, సీనియర్ ఎకౌంటు ఆఫీసర్ వరప్రసాద్ ఉద్యోగస్తులు పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు.

కాకినాడ ఎస్పీకి కృతజ్ఞతలు

కాకినాడ క్రైం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): రాజస్థాన్‌కు చెందిన ప్రస్తుతం కాకినాడ జిల్లా కరప గ్రామంలో నివాసంఉంటున్న 15 ఏళ్ల బాలికను అదే ప్రాంతానికి చెందిన ఓ యువకుడు ప్రేమపేరుతో గత నెల 8న కిడ్నాప్ చేసిన విషయం తెలిసిందే. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎస్పీ జి.బిందుమాధవ్ ఆదేశాల మేరకు కాకినాడ రూరల్ సీఐ డీఎస్ చైతన్యకృష్ణ, కరప ఎస్ఐ టి సునీ త తమ బృందాలతో సాంకేతికత సహాయంతో ఈనెల 28న బాలిక కర్ణాటక రాష్ట్రంలో ఉన్నట్టు గుర్తించి సురక్షితంగా పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ నేపథ్యంలో బాలిక తల్లిదండ్రులు బంధువులతో కలిసి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయనానికి వచ్చి ఎస్పీ బిందుమాధవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జైలు, జరిమానా

కాకినాడ క్రైం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన 19 మందికి జైలు, జరిమానా విధిస్తూ కాకినాడ 3వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ డి.శ్రీదేవి సోమవారం తీర్పు చెప్పారు. కాకినాడ ట్రాఫిక్-1, 2 సీఐలు ఎన్.రమేష్, డి.రామారావు తమ సిబ్బందితో ఆదివారం రాత్రి డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. మోతాదు దాటి మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిని బ్రీత్ ఎనలైజర్లతో పరిక్షీంచగా 19 మంది పట్టుబడ్డారు. వారిని సోమవారం కోర్టులో హాజరుపర్చగా 13 మందికి రెండు రోజులు చొప్పున జైలు శిక్ష, మరో ఆరుగురికి ఒక్కొక్కరికి రూ. 10వేలు చొప్పున జరిమానా విధించినట్టు సీఐ రమేష్ పేర్కొన్నారు.

మరిడమ్మ జాతరలో అశ్లీల నృత్యాలు

- మద్యం మత్తులో విచక్షణ కోల్పోయి కొట్టుకున్న యువకులు
- భయబ్రాంతులకు గురైన ప్రజలు
- నియంత్రించలేకపోయిన పోలీసులు



జాతరలో అశ్లీల నృత్యాల ప్రదర్శన

పెద్దాపురం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): భక్తిభావం ఉప్పొంగాల్సిన జాతరలో అశ్లీల నృత్యాలు హోరెత్తాయి. వాటిని అడ్డుకోవాల్సిన పోలీసులు చోద్యం చూశారు. కాకినాడ జిల్లా పెద్దాపురం పట్టణంలో మరిడమ్మ జాతర సందర్భంగా స్థానిక చాపలవీధి సంబరం కార్యక్రమం ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక దర్గా సెంటర్ ప్రాంతంలో భారీ స్టేజీ నిర్మించి యువతులతో అశ్లీల నృత్యాల ప్రదర్శన నిర్వహించారు. భారీ డీజే సాంగ్స్‌తో హోరెత్తించారు. దీంతో పెద్ద సంఖ్యలో జనం అక్కడకు చేరారు. మద్యం తాగిన పలువురు యువకులు మత్తులో జోగుతూ ఘర్షణలకు దిగారు. పరస్పరం ఒకరిపై ఒకరు విచక్షణారహితంగా రాళ్లతో దాడి చేసుకున్నారు. సమీపంలో మద్యం దుకాణం ఉండడంతో పరిస్థితి మరీ భయానకంగా మారింది. అక్కడి వాతవరణం చూసి సంబరాన్ని తిలకించడానికి వచ్చిన ప్రజలు, మహిళలు భయబ్రాంతులకు గురయ్యారు. ఈ పరస్పర దాడుల్లో గాయపడిన యువకులను స్థానిక ఆసుపత్రికి తరలిస్తే అక్కడ సైతం వారు మత్తులో ఘర్షణకు దిగి ఆసుపత్రిలో భయానక వాతవరణం సృష్టించారు. అశ్లీల నృత్యాల నిర్వహణకు స్థానిక రాజకీయ నాయకుల ఒత్తిళ్లే కారణమని, అందుకే పోలీసులు వారికి తలొగ్గి అశ్లీల నృత్యాలు నియంత్రించకుండా అక్కడ ప్రేక్షకపాత్రకే పరిమితమయ్యారని పలువురు చర్చించుకుంటున్నారు. దీనిపై విచారణ చేసి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



మద్యం మత్తులో ఘర్షణ పడుతున్న యువకులు

కెరటాల ఉధృతికి తిరగబడిన బోటు

ఉప్పాడలో స్వల్పగాయాలతో ఒడ్డుకు చేరుకున్న ముగ్గురు మత్స్యకారులు



ఉప్పాడ మినీ హార్బర్ ప్రాంతంలో కెరటాల ఉధృతికి తిరగబడిన బోటు

కొత్తపల్లి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): సముద్రంపైకి వేటకు వెళ్లిన మత్స్యకారుల బోటు కెరటాల ఉధృతికి తిరగబడింది. ఈ సంఘటనలో వేట చేసేందుకు వెళ్లిన ముగ్గురు మత్స్యకారులు స్వల్పగాయాలతో ఒడ్డుకు చేరుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం ఉప్పాడకు చెందిన బొందు మసేను ఇంజన్ బోటుపై అదే గ్రామానికి చెందిన చేపల అప్పారావు, శ్రీహరి అనే మత్స్యకారులు సోమవారం తెల్లవారుజామున మినీ హార్బర్ నిర్మాణ ప్రాంతం నుంచి వేటకు బయలుదేరారు. హార్బర్ నుంచి సముద్రం లోపలకు బోటు వెళ్లే సమయంలో కెరటాల ఉధృతికి బోటు తిరగబడింది. దీంతో బోటుపై ఉన్న ముగ్గురు మత్స్యకారులు సముద్రంలోకి దూకి స్వల్పగాయాలతో ఒడ్డుకు చేరుకున్నారు. కెరటాల ధాటికి తలకిందులైన హార్బర్ నిర్మాణంలో ఉన్న బండరాళ్లను ఢీకొనడంతో బోటు బాగా పాడైందని మత్స్యకారులు చెబుతున్నారు. బోటు పాడవడం వల్ల సుమారు రూ.3లక్షల నష్టం వాటిల్లిందని బోటు యజమాని మసేను ఆవేదన వ్యక్తం చేశాడు.

'అవినీతికి పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించాలి'

కాకినాడ సిటీ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): అవినీతికి పాల్పడి గతంలో ఒకసారి సస్పెండ్ అయినా అదే తీరుతో అవినీతికి పాల్పడుతున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించాలని కాకినాడ జిల్లా పిఠాపురం మండలం బి.కొత్తూరు గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ వద్ద గ్రామస్తులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా గ్రామ కూటమి నాయకుడు ఎమ్ముల సత్తిబాబు మాట్లాడుతూ 2023-24 సంవత్సరం సోషల్ ఆడిట్ రిపోర్ట్‌లో ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతి ఆరోపణలు చేర్చారన్నారు. అలాగే ఇటీవల ఏపీడీ వచ్చి గ్రామ సభ పెట్టి ఉపాధి హామీ కూలీల సమక్షంలో విచారణ జరపగా ఆయన చేసిన ఆరోపణలు రుజువయ్యాయన్నారు. దీనిపై కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతే గ్రామస్థులంతా తాడేపల్లి వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వినతిపత్రం సమర్పిస్తామన్నారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు దుడ్డు రాంబాబు, అనుసూరి సత్తిబాబు, దుడ్డు నాగబాబు, శ్రీపతి సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

సత్యదేవుడికి జన్మనక్షత్ర పూజలు



ప్రత్యేక అలంకరణలో స్వామి,అమ్మవార్లు

అన్నవరం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): రత్నగిరివాసుడైన సత్యదేవుడి జన్మనక్షత్రం మఖ సందర్భంగా సోమవారం మూలవరులకు జన్మనక్షత్ర పూజలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. వేకువజామున 2గంటలకు మూలవరులను సుప్రభాతసేవతో మేల్కొలిపి అభ్యంగనస్నానమాచరింప చేశారు. మహన్యాసపూర్వక రుద్రాభిషేకం అనంతరం పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పట్టువస్త్రాలను ధరింపచేసి వివిధ సుగంధభరిత పుష్పాలతో అలంకరింప చేశారు. ప్రత్యేక పూజల సందర్భంగా 6.30కి సర్వదర్శనాలు ప్రారంభించారు. 9 గంటలకు యాగశాలలో ఆయుష్యహోమం నిర్వహించి 11 గంటలకు పూర్ణాహుతి గావించారు.

3,4 తేదీల్లో డాక్టర్ విజయ్‌కుమార్ పర్యటన

అమలాపురం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): మాల సంక్షేమ సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధ్యక్షుడు డాక్టర్ పెదపూడి విజయ్‌కుమార్ ఈనెల 3, 4 తేదీల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పర్యటిస్తారు. ఈమేరకు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డి.పెద్దిరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 3న తాడేపల్లి నుంచి వచ్చి తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో పర్యటించనున్నట్టు తెలిపారు. 4వ తేదీన శుక్రవారం కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో ప్రెస్ కాన్ఫరెన్సు నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు.

జాతీయ రహదారిపై కారు దగ్ధం

చింతూరు, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): చింతూరు - భద్రాచలం జాతీయ రహదారిపై కారు దగ్ధమైంది. అల్లూరి జిల్లా చింతూరు మండలం బొడ్డుగూడెం పరిసర ప్రాంతంలో సోమవారం ఈ ఘటన జరిగింది. దగ్ధమవుతున్న ప్రదేశంలో కారుకు చెందిన వ్యక్తులు ఎవరూ కానరాలేదు. దీంతో కారు దగ్ధమవడానికి గల కారణాలు తెలియరాలేదు. షార్ట్ సర్క్యూట్ కారణం కావొచ్చన్న అభిప్రాయాలు ఉన్నాయి. బాధితులు ఎటువంటి సమాచారం, ఫిర్యాదు కానీ ఇవ్వలేదని ఎస్ఐ పి.రమేష్ తెలిపారు. దీంతో వీఆర్వో నుంచి ఫిర్యాదు తీసుకుని దర్యాప్తు చేయనున్నట్టు చెప్పారు. కారు రిజిస్ట్రేషన్ వివరాలు మేరకు ఒడిస్సాకు చెంది ఉండి ఉండొచ్చని భావిస్తున్నామని తెలిపారు.



భద్రాచలం - చింతూరు జాతీయ రహదారిపై దగ్ధమవుతున్న కారు

చిరుద్యోగికి రూ.10లక్షల ఆర్థిక చేయూత



బండారులంకలో నరసింహారావు దంపతులను సత్కరించి చెక్కు అందించిన పూర్వ విద్యార్థులు

అమలాపురం రూరల్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం బండారులంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 43 ఏళ్లుగా ఫుల్‌టైమ్ కంటింజెంట్ ఉద్యోగిగా పని చేసి సోమవారం పదవీ విరమణ చేసిన చిరుద్యోగి యనమదల నరసింహారావును పూర్వ విద్యార్థులు, పూర్వపు ఉపాధ్యాయులు అపూర్వ స్థాయిలో సత్కరించారు. ప్రభుత్వ పరంగా ఏవిధమైన ఆర్థిక ప్రయోజనాలు చేకూరని ఆ చిరుద్యోగికి పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులు తమ వంతుగా రూ.10లక్షల ఆర్థిక చేయూతను అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎస్ఎల్వీ బాల అధ్యక్షతన జరిగిన వీడ్కోలు సన్మాన సభలో సర్పంచ్ పెనుమాల సునీత, ఎంపీటీసీ సభ్యులు అంకం హిమబారతి, గుత్తుల జానకీలక్ష్మి, కామిశెట్టి కుసుమ, కమిటీ చైర్మన్ బట్టు సుజాత, స్థలదాతలు బాసిన శివన్నారాయణ, పేరి రాంబాబు, ఉప్పుగంటి భాస్కరరావు పాల్గొని నరసింహం సేవలను కొనియాడారు. పూర్వ విద్యార్థులంతా బ్యాచ్‌ల వారీగా నరసింహం-శ్రీకళ దంపతులకు దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించి ఆర్థికసాయం చెక్కులను అందించారు. పూర్వ విద్యార్థుల అపూర్వ కృషిని పలువరు వక్తలు కొనియాడారు. సమగ్ర శిక్ష జిల్లా అధికారి డాక్టర్ ఎంఏకే భీమారావుతో పాటు పలువురు పాల్గొన్నారు.



పచ్చని కొండలపై పొగమంచు

చింతూరు మండలం మోతుగూడెం పరిధిలోని కొత్తపల్లి పంచాయతీ సుకుమామిడి గ్రామం సమీపంలో పచ్చని కొండలపై పొగ మంచు అందంగా పరుచుకుంది


– మోతుగూడెం (ఆంధ్రజ్యోతి)



నేడు ఎన్నెన్ని 'రోజు'లో

అన్నీ ప్రత్యేకమే!

ప్రతి రోజూ ఏదో ఒక ప్రత్యేకత ఉండాలని కోరుకుంటాం మనం. కానీ ఒకే రోజున ఎన్నెన్నో ప్రత్యేకతలు ఉండడం అరుదు. అటువంటి రోజుల్లో జూలై 1 ని ప్రత్యేకంగా చెప్పుకోవచ్చు. సంవత్సరంలో కొన్ని రోజులకు మాత్రం జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రత్యేకతలుంటాయి. ఏడాదిలో ఇప్పటికే సగం రోజులు గడిచిపోయాయి. సెకండ్ హాఫ్ మొదలవుతుంది. సెకండ్ హాఫ్ మొదటి రోజే ఎన్నో ప్రత్యేకతలను సంతరించుకోవడం విశేషం. మనుషులు జరుపుకునే పుట్టినరోజుల మాదిరిగానే సంస్థలకు, సంఘాలకు కూడా కొన్ని ప్రత్యేక రోజులుంటాయి.



జూలై 1 అనగానే గ్రామీణ ప్రాంత వైద్యుల నుంచి అంతర్జాతీయ స్థాయిలో కీర్తినార్జించిన డాక్టర్ల వరకు అంతా 'వైద్యుల దినోత్సవం'గా జరుపుకుంటారు. డాక్టర్ బీసీ రాయ్ జయంతిని డాక్టర్స్ డేగా ఏటా నిర్వహించుకుంటున్నారు.

Canara Bank | SBI

కెనరా బ్యాంకును 1906 జూలై 1న, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాను 1955 జూలై 1న స్థాపించారు. దాంతో ఈ రెండు బ్యాంకులూ ఈ రోజును వ్యవస్థాపక దినోత్సవంగా జరుపుకుంటున్నాయి.



ఎంత పెద్ద సంస్థలకైనా, వ్యాపారాలకైనా కచ్చితమైన లెక్కలుండాలి. లెక్క తప్పిందా అంతే సంగతులు. అందుకే అంకెల మాంత్రికులుగా పేరొందిన చార్టెర్డ్ అకౌంటెంట్స్ లేకుండా వ్యాపారాల లెక్కలు తేలవు. ఇటువంటి వారికి కూడా ఒక రోజుండండోయ్. అదే 'చార్టెర్డ్ అకౌంటెంట్స్ డే'. 1949 జూలై 1న చార్టెర్డ్ అకౌంటెంట్లను స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థగా ఏర్పాటుచేశారు. అప్పట్నుంచీ చార్టెర్డ్ అకౌంటెంట్స్ డే నిర్వహిస్తున్నారు.

భవనాల నిర్మాణ రూపకర్తలైన ఆర్కిటెక్చర్లకు ఒక ప్రత్యేకమైన రోజుంది.



ఆధునిక కాలంలో ఆర్కిటెక్చర్లకు అంతర్జాతీయంగా గుర్తింపు లభించింది. అందమైన గృహాలు, కట్టడాలు నిర్మించుకునేందుకు జనం పోటీపడుతుండడంతో వారికి డిమాండు పెరిగింది. ప్రతిఏటా జూలై 1న ఆర్కిటెక్చర్స్ డే నిర్వహించుకుంటారు.

ఇన్ని ప్రత్యేకతలు కలిగిన ఈ రోజుకు మరికొన్ని విశేషాలు ఉన్నాయి. ఇండియాలో తొలిసారిగా పోస్టుకార్డును జూలై 1 నే ప్రవేశపెట్టారు. రోదసిలో మృతిచెందిన ప్రముఖ వ్యోమగామి కల్పనాచావ్లా జయంతి కూడా ఇదే రోజు.



- అమలాపురం రూరల్ (ఆంధ్రజ్యోతి)

హత్యకు దారి తీసిన సెల్‌ఫోన్ గొడవ

- మద్యం మత్తులో స్నేహితుడి పీక కోసిన వ్యక్తి
- అరెస్ట్ చేసిన పోలీసులు
- తొండంగి మండలం గడ్డిపేట శివారు రామారావుపేట కాలనీ వద్ద ఘటన

తొండంగి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తొండంగి మండలం పెరుమాళ్ళపురం పంచాయితీ గడ్డిపేట శివారు రామారావుపేట కాలనీ వద్ద ఆదివారం రాత్రి సెల్ ఫోన్ నిమిత్తం స్నేహితుల మధ్య జరిగిన గొడవ వ్యక్తి హత్యకు దారి తీసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలం పరసపాడు గ్రామానికి చెందిన శెట్టి వెంకటనాయుడు (30) పెరుమాళ్ళపురం క్విలే కంపెనీలో ఫిట్టర్‌గా పని చేస్తూ రామారావుపేట శివారు కాలనీలో సబ్ కాంట్రాక్టర్‌తో కలిసి ఉంటున్నాడు. వారుంటున్న ఇంటికి దగ్గరలో ఉన్న బీహార్‌కు చెందిన అలోక్ కుమార్‌తో అతడికి స్నేహం ఉంది. ఆదివారం రాత్రి ఇద్దరూ పూర్తిగా మద్యం తాగి ఉన్న సమయంలో అలోక్ కుమార్ సెల్‌ఫోన్ కనపడక పోవడంతో వెంకటనాయుడిని ప్రశ్నించాడు. సెల్ ఫోన్ ఇవ్వకపోతే చంపేస్తానని చెప్పి పదునైన ఆయుధంతో పీక కోయడంతో వెంకట నాయుడు అక్క డికక్కడే మృతిచెందాడని పోలీసులు తెలిపారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు, ఎస్ఐ జగన్మోహన్ సంఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. డాగ్ స్క్వాడ్‌ను రప్పించగా నిందితుడు ఉన్న పరిసరాల్లో సంచరించింది. దీంతో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



హత్యకు గురైన నాయుడు



ఫైల్‌ఫొటో

గంగలకుర్రు అగ్రహారంలో అగ్నిప్రమాదం

రూ.5 లక్షల ఆస్తినష్టం

అంబాజీపేట, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన ఓ ఇంట్లో అగ్నిప్రమాదం సంభవించి గృహోపకరణ వస్తువులు ఆహుతయ్యాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం గంగలకుర్రు అగ్రహారం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు షేక్ నుర్జహాన్ ఇంట్లో ఆదివారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. ఇంట్లోని ఫ్రిజ్, వెండి వస్తువులు, పాస్‌పోర్టు, టేకు మంచం, ఐదు కాసుల బంగారం, సర్టిఫికెట్లు తదితర వస్తువులు కాలి బూడిదయ్యాయి. అమలాపురం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు, నాయకులు గన్నవరపు శ్రీనివాస్, విత్తనాల శేఖర్, ఎంఎం.శెట్టి, మట్టపర్తి చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి మౌనిక, వీఆర్వో జి.నాగలక్ష్మి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.



అగ్నికి ఆహుతైన గృహోపకరణ వస్తువులు

180 కిలోల గంజాయితో ఇద్దరి అరెస్ట్

దేవీపట్నం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): అల్లూరి జిల్లా దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామ సమీపంలో ఆటోలో తరలిస్తున్న గంజాయిని సోమవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ దేవదత్తు ఆధ్వర్యంలో ఎస్‌టి ఎఫ్ ఇన్స్పెక్టర్ త్రినాద్, రంపచోడవరం ఎక్సైజ్ సీఐ శ్రీధర్, ఎస్ఐ పైడేశ్వరరావు ఇందుకూరుపేట గ్రామ సమీపంలో రూట్ వాచ్ చేస్తున్న సమయంలో ఆటోలో గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 180 కిలోల గంజాయి స్వాధీనపరచుకున్నారు. గంజాయి రవాణాకి ఉపయోగించిన ఆటో సీజ్ చేసినట్టు ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ తెలిపారు.



ఇందుకూరుపేటలో పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయితో నిందితులు

అమలాపురం

బీజేపీ శ్రేణుల హర్షం

కొత్తపేట, జూన్ 30(ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ నియామకంపై బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఏపీ శాసనమండలిలో బీజేపీ ఫ్లోర్‌లీడర్‌గా, ఆర్ఎస్ఎస్, బీజేవైఎంలో వివిధ పదవుల్లో మాధవ్ సమర్థవంతంగా పని చేశారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం అన్నారు.

వాడపల్లి వెంకన్న ఆదాయం రూ.6.55లక్షలు

ఆత్రేయపురం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు. నోము ఆచరించిన అష్టోత్తర పూజలు, నిత్యకళ్యాణాలు నిర్వహించుకున్నారు. భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.6,55,451 వచ్చింది.

ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి



ఓఎన్జీసీ అధికారికి వినతిపత్రం అందిస్తున్న పాశర్లపూడి గ్రామ రైతులు

మామిడికుదురు, జూన్ 30(ఆంధ్రజ్యోతి): పాశర్లపూడి గ్రామంలో ఓఎన్జీసీ సంస్థ నిర్మించిన రోడ్ల వల్ల ముంపు నీరు నిలిచిపోయి తమ చేలు, తోటలు పాడైపోతున్నాయని, ముంపు నీటి సమస్యను తీర్చాలంటూ స్థానిక రైతులు సోమవారం ఓఎన్జీసీ రెవెన్యూ అధికారి నారాయణరావుకు వినతిపత్రం అందించారు. వాడబోధి మీడియం డ్రెయిన్ నుంచి వచ్చే ముంపునీటితో సుమారు 400ఎకరాల్లో వరి, కొబ్బరి తోటలు దెబ్బతింటున్నాయని, గతంలో ఓఎన్జీసీ, రెవెన్యూ అధికారులకు రైతులు విజ్ఞాపన చేశారు. దీనిపై స్పందించిన ఆయా అధికారులు ఓఎన్జీసీ రెవెన్యూ విభాగానికి చెందిన నారాయణరావును రైతుల సమస్యను తెలుసుకోమని పాశర్లపూడి పంపించారు. సోమవారం నారాయణరావు పాశర్లపూడి వచ్చి పంట పొలాలు పరిశీలించి రైతులతో మాట్లాడి వారివారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముంపునీరు సక్రమంగా పారుదల బయటకు పోయేవిధంగా శాశ్వత చర్యలు తీసుకోవాలని రైతులు ఆయన దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో వేగి లక్ష్మీనారాయణ, రాయపురెడ్డి శ్రీనివాస్, పెదమల్లు వెంకన్నబాబు, మోకా రంగారావు, రాయపురెడ్డి కృష్ణ, తోరం నాగేంద్ర, బొరుసు హరిబాబు పాల్గొన్నారు.

తపో ఆశ్రమాన్ని సందర్శించిన ఆర్డీవో



బాలయోగీశ్వరుల తపో ఆశ్రమంలో ఆర్డీవో మాధవి పూజలు

ముమ్మిడివరం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం భగవాన్ శ్రీబాలయోగీశ్వరుల తపో ఆశ్రమాన్ని అమలాపురం ఆర్డీవో కె.మాధవి సోమవారం సందర్శించారు. భగవాన్ పెదబాలయోగీశ్వరులు, చిన బాలయోగీశ్వరులను సందర్శించి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈసందర్భంగా బాలయోగీశ్వరుల కుటుంబ సభ్యులు బాలయోగీశ్వరుల జీవిత చరిత్ర, ఆలయ విశిష్టత పుస్తకాలను ఆమెకు అందించారు. తహశీల్దార్ టి.సుభాష్, కుటుంబ సభ్యులు కటికదల చంద్రరావు, కటికదల చినసుబ్బారావు, కటికదల నాని తదితరులు ఆర్డీవో వెంట ఉన్నారు.

విపత్తులప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన



రక్షణ చర్యలపై అవగాహన కల్పిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ భూపేంద్రకుమార్

ఉప్పలగుప్తం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ప్రకృతి విపత్తుల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, రక్షణ చర్యలపై గొల్లవిల్లి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సోమవారం అవగాహన కార్యక్రమం జరిగింది. విజయవాడ టెన్త్ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్, ముమ్మిడివరం అగ్నిమాపకదళం, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రకృతి విపత్తుల సమయంలో ఎలా స్పందించాలన్న అంశంపై ఎన్డీఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ భూపేంద్రకుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాలు, వంటగ్యాస్ లీక్ వంటి సమయాల్లో తీసుకోవలసిన చర్యలపై ముమ్మిడివరం అగ్నిమాపక అధికారి ఎస్.నాగేశ్వరరావు ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వాసా దివాకర్, హెచ్ఎం గోకరకొండ కనకదుర్గ, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది వి.శ్రీనివాస్, ఎ.చంద్రశేఖర్, ఆర్జికే వెంకట్, లీడింగ్ ఫైర్ మాన్ ఎం.బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి డెంగ్యూ మాసోత్సవాలు



డెంగ్యూ మాసోత్సవాన్ని ప్రారంభిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారి దుర్గారావుదొర

అమలాపురం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): జాతీయ కీటక ఉచిత వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జాతీయ డెంగ్యూ మాసోత్సవం 2025ను జూలై 1 నుంచి నిర్వహిస్తున్నట్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.దుర్గారావుదొర తెలిపారు. సోమవారం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డెంగ్యూ ముఖ్యంగా తీవ్రమైన జ్వరం, అంతకంటే ఎక్కువైన తలనొప్పి, కీళ్లు, కండరాల నొప్పులు, వణుకు, బలహీనత, అలసట వస్తాయన్నారు. చర్మంపై ఎర్రటి దద్దుర్లు వచ్చే అవకాశం ఉందన్నారు. డెంగ్యూ వ్యాధి రక్తపరీక్ష ఎలీసా ద్వారా నిర్ధారించవచ్చునన్నారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలు ఉన్నవారిని సమీప ఆసుపత్రులు చికిత్స కోసం పంపించాలన్నారు. డీసీహెచ్ఎస్ డాక్టర్ కార్తీక్, ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ కె.శంకరరావు, అదనపు డీఎంహెచ్‌వో వరలక్ష్మి, మలేరియా అధికారి వెంకటేశ్వరరావు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సారూ సమస్యలు పరిష్కరించరూ..

- సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట పలువురు నిరసన





అల్లవరం మండలం బెండమూర్లంక ఎస్సీ కాలనీవాసులు, అమలాపురం ఒకటో వార్డు పద్మినీపేట కాలనీకి చెందిన సంచార వాసులు

అమలాపురం టౌన్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట పలువురు నిరసన తెలిపారు. తమ సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గాలు చూపాలని కొందరు కోరారు.

కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి: కోళ్ల సంబరం కళాకారులు, వెల్ల

కోళ్లసంబరం చేసే కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరుతూ శ్రీవెంకటేశ్వరా దుర్గాదేవి కోళ్ల కళాకారుల సంఘం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపింది. 50ఏళ్లు నిండిన కళాకారులకు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ కలెక్టర్‌కు అర్జీ అందించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు కోట శ్రీనివాసరావు, అధ్యక్షుడు ఈత దుర్గారావు, ఉపాధ్యక్షుడు వాసంశెట్టి లక్ష్మణరావు, కార్యదర్శి మైగాపుల శ్రీను పాల్గొన్నారు.

పెన్షన్ సవరణ చట్టం ఉపసంహరించుకోవాలి: విశ్రాంత ఉద్యోగుల జిల్లాశాఖ ప్రతినిధులు



ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల జిల్లాశాఖ ప్రతినిధులు

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పెన్షన్ నిబంధనల సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ఏపీ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లాశాఖ ప్రతినిధులు నిరసన తెలిపారు. వేతన సవరణ సంఘం సిఫార్సులను పాత పెన్షనర్లకు వర్తింప చేయకుండా కొత్తగా ఉద్యోగ విరమణ చేసేవారికి మాత్రమే వర్తింపచేసే అధికారం సవరణ చట్టం ద్వారా కలుగుతుందని సంఘ జిల్లాశాఖ అధ్యక్షుడు జేఎన్ఎస్ గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఈచట్టం వల్ల పాత పెన్షనర్లు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నందున తక్షణం ఉపసంహరించుకునేలా కేంద్ర దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ అర్జీ అందించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీవీ సత్యనారాయణరాజు, రాష్ట్ర కార్యదర్శి ఎస్వీ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కాశి వెంకట్రావు, ఎన్ఎస్ భాస్కరం, టి.గంగాధరరావు, పీవీ కృష్ణంరాజు, పీవీ నరసింహవర్మ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలి: పద్మినీపేట కాలనీకి చెందిన సంచార వాసులు, అమలాపురం 1వ వార్డు

రెండున్నర దశాబ్దాలుగా అమలాపురం 1వ వార్డులోని పద్మినీపేటలో రైతుల స్థలాల్లో గుడారాలు వేసుకుని జీవిస్తున్నాం. సంచార జాతులకు చెందినవారం కావడంతో ఇంతవరకు ఎక్కడా ఇళ్లస్థలాలు ఇవ్వలేదు. కనీసం మా పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్చుకోవడం లేదు. తమ గోడును గ్రహించి ఇళ్లస్థలాలు ఇచ్చి ఆదుకోవడంతో పాటు పిల్లలు చదువుకునే ఏర్పాటు చేయాలని కాలనీవాసులు ఎం.ప్రశాంతి, జ్యోతి, సావిత్రి, మాచిరాజు అనసూయ, కొండరాజు జ్యోతి తదితరులు వేడుకున్నారు.

కాపులకు 5శాతం రిజర్వేషన్లు అమలుచేయాలి: జైకాపుసేన ప్రతినిధులు

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాపు అనుబంధ కులాలకు 5శాతం ఈడబ్ల్యుఎస్ కోటా నుంచి రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ జైకాపుసేన వ్యవస్థాపక అధ్యక్షుడు బీఎస్ఎస్ ప్రకాశం(చినబాబు), రాష్ట్ర అధ్యక్షుడు బెల్లంకొండ వెంకన్నబాబు అర్జీ అందించారు. గతంలో టీడీపీ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి 5శాతం రిజర్వేషన్లు అమలుచేసే విధంగా చర్యలు చేపట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13నెలలు పూర్తయినందున కాపు అనుబంధ కులాలకు 5శాతం రిజర్వేషన్లు అమలుచేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు.

ఫలసాయం పొందుతూ బయటకు గెంటేశారు: రాయుడు సత్యనారాయణ-అనంతలక్ష్మి దంపతుల ఆవేదన

మాది మొండెపులంక గ్రామం. రెండు ఎకరాల కొబ్బరితోట ఉంది. ఆ భూమిని ఇద్దరు బిడ్డలు పంచుకుని ఫలసాయం పొందుతూ వృద్ధులైన తమ ఇద్దరినీ ఇంటి నుంచి బయటకు గెంటేశారు. ప్రస్తుతం కుమార్తె కనకదుర్గ ఇంట్లోనే జీవనం సాగిస్తున్నాం. పెద్దల్లో తగువులు పెడుతుంటే ఆ తీర్పుకు కట్టుబడతామని నటిస్తూ బిడ్డలిద్దరూ మోసం చేస్తున్నారు. తమకు సహకరిస్తున్న కూతురు, అల్లుడుపై తప్పుడు కేసులు పెడుతున్నారు. విచారణ జరిపి న్యాయం చేయాలని అనంతలక్ష్మి దంపతులు వేడుకున్నారు.

మా తమ్ముడి ఆచూకీ తెలపండి: ఎస్పీ కార్యాలయం ఎదుట సుంకర సత్యనారాయణ బైఠాయింపు

చిన్నాన్న కుమారుడైన సుంకర ఈశ్వరరావు ఈఏడాది మార్చి 14న పనికి వెళుతున్నానని చెప్పి ఇంతవరకు తిరిగి రాలేదు. ఈశ్వరరావు అదృశ్యంపై అమలాపురం పట్టణ పోలీసులకు అప్పట్లోనే ఫిర్యాదు చేశాం. నెలలు గుడుస్తున్నా తమ్ముడి ఆచూకీ తెలియడం లేదు. తమ్ముడి ఆచూకీ కోసం పోలీసుస్టేషన్ చుట్టూ తిరుగుతూనే ఉన్నాం. పట్టించుకోవడం లేదంటూ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం ఎదుట సత్యనారాయణ బైఠాయించారు. వెంటనే పోలీసులు అప్రమత్తమై అతని నుంచి అర్జీ స్వీకరించారు.

రోడ్డు సదుపాయం కల్పించాలి: బెండమూర్లంక ఎస్సీ కాలనీవాసులు, అల్లవరం మండలం

బెండమూర్లంక కాల్వగట్టు రోడ్డులో ఏళ్ల తరబడి దళిత కుటుంబాలు నివశిస్తున్నాయి. ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారి పూర్తిగా పాడైపోయింది. టీవల కాలనీకి చెందిన నేరేడుమిల్లి లక్ష్మణరావుకు గుండెపోటు రావడంతో అంబులెన్సు వచ్చే పరిస్థితి లేక నలుగురు మోసుకు వెళుతుండగా మార్గమధ్యంలోనే చనిపోయారని అర్జీలో వివరించారు. వర్షాకాలంలో పిల్లలను పాఠశాలలకు పంపించే పరిస్థితి లేదు. ఎస్సీ కాలనీకి రోడ్డు సదుపాయం కల్పించాలని వేడుకున్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామలింగానికి సత్కారం



రామలింగాన్ని సత్కరిస్తున్న మల్లాడి

యానాం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): బీజేపీ పుదుచ్చేరి రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పి.వి.రామలింగం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా పుదుచ్చేరిలో బీజేపీ ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు రామలింగంను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీజేపీ ప్రతినిధులతో మల్లాడి సమావేశమయ్యారు. రామలింగానికి యానాం శాఖ అధ్యక్షుడు కనకాల రాజు శుభాకాంక్షలు తెలిపారు.

కేతా కుటుంబ సభ్యులకు ఎంపీ, ఎమ్మెల్యే పరామర్శ



కేతా శ్రీను చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న ఎంపీ గంటి హరీష్‌మాధుర్

రాజోలు, జూన్ 30(ఆంధ్రజ్యోతి): రాజోలు ఎంపీపీ కేతా శ్రీను అకాల మృతి పార్టీకి తీరని లోటని అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, డిప్యూటీ మాజీ స్పీకర్ అల్లూరి వెంకట సూర్యనారాయణరాజు అన్నారు. అనంతరం శ్రీను చిత్రపటానికి వారు పూలమాలలువేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, చాగంటి స్వామి, పిల్లి శ్రీరామమూర్తి, మంగెన నాని, నాగిరెడ్డి గోపి, జగడం సత్యనారాయణ, కట్టా సూరిబాబు, అడబాల విజయ్, నల్లా పరంకుశరావు, ర్యాలి పట్టాభి, సారిక ఆంజనేయులు, కాండ్రేగుల రాము, చిట్టూరి సంతోష్, బొక్కా పృథ్వి, గుబ్బల విక్రమ్ పాల్గొన్నారు. రాజోలు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సంతాప సభలో జడ్పీటీసీ మట్టా శైలజ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు షేక్ ఇస్మాయిల్, వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ మంచి మనసున్న వ్యక్తి ఎంపీపీ కేతా శ్రీను మృతి బాధాకరమన్నారు. అనంతరం కేతా శ్రీను చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.వెంకటేశ్వరరావు, ఏవో ఎంవీవీ సత్యనారాయణ, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు. రాజోలు సంతమార్కెట్ వద్ద నున్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ రాజోలు గ్రామశాఖ ఆధ్వర్యంలో కేతా శ్రీను చిత్రపటానికి పూలమాలలువేసి ఘననివాళులర్పించారు. ఈసందర్భంగా గ్రామశాఖ టీడీపీ అధ్యక్షుడు పామర్తి రమణ మాట్లాడుతూ శ్రీను మృతి పార్టీకి తీరని లోటన్నారు. కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

సివిల్ రైట్స్‌పై ప్రజలకు అవగాహన



అంతర్వేది, జూన్ 30(ఆంధ్రజ్యోతి): అంతర్వేది గ్రామంలో సోమవారం సివిల్ రైట్స్‌పై అవగాహన కల్పించారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సివిల్ రైట్స్ అవగాహన సదస్సుకు మండల అధికారులు, పలు గ్రామాల పెద్దలు, ఎస్సీ, ఎస్టీ నాయకులు మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ సివిల్ రైట్స్‌పై అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ వెంకటేశ్వరరావు తెలిపారు. చట్టాలను ప్రతీ ఒక్కరూ అవగాహన చేసుకోవాలని ఎస్ఐ దుర్గాశ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో తోటె ప్రతాప్, ఈద రవిరెడ్డి, కుసుమ చింటూ, ఆర్ఐ రామరాజు, డీటీ సీఎస్ రాజు, వీఆర్వోలుపాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీ భద్రతపై సదస్సు

రాజోలు, జూన్ 30(ఆంధ్రజ్యోతి): రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ విభాగంలో అమరావతి శిక్షణా సంస్థ అనుబంధంతో సోమవారం కార్యశాల సైబర్ సెక్యూరీ భద్రత అనే అంశంపై ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సాయిబాబు అధ్యక్షతన శుక్రవారం సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా ఆర్షిత్‌కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో సైబర్ నేరాలను అరికట్టే చర్యలతో పాటు మానవ విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించాలన్నారు. అనంతరం కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వరప్రసాద్ విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రిన్సిపాల్ సాయిబాబు చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో పద్మనాభం, డాక్టర్ చంద్రబోస్, కృష్ణమూర్తి, పీఆర్వో ఎన్.రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

'గ్రహశకలం భూమిని ఢీకొంటే ప్రమాదమే'



కోనసీమ సైన్స్ పరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న సర్వేశ్వరశర్మ

అమలాపురం టౌన్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): సూర్యుని చుట్టూ తిరిగే రాతిశిలలే గ్రహ శకలాలని కోనసీమ సైన్స్ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ సీవీ సర్వేశ్వరశర్మ పేర్కొన్నారు. వీటి పరిమాణం గులకరాయి సైజు నుంచి మొదలై 960కిలోమీటర్ల వెడల్పు కలిగి ఉంటాయన్నారు. 1908 జూన్ 30న పెద్ద గ్రహశకలం భూ వాతావరణంలోకి దూసుకువచ్చి సైబీరియా మీదుగా ఆకాశంలో పేలిపోయిందన్నారు. దీని ప్రభావం తుంగస్కా నదిపై తీవ్రంగా పడిందని వివరించారు. గ్రహశకలం భూమిని ఢీకొడితే పెను ప్రమాదం తప్పదన్నారు. ప్రతీ ఏటా జూన్ 30ను ఐక్యరాజ్య సమితి గ్రహశకలాల దినోత్సవంగా ప్రకటించిందన్నారు. అమలాపురం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో సోమవారం కోనసీమ సైన్స్ పరిషత్ 2919వ మహాసభ నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం శిష్టా నాగవల్లీ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రతీ ఏటా 17వేల గ్రహశకలాలు భూమిపై పడతాయని, కానీ అవి వాతావరణంలో ప్రవేశించగానే చిన్నకణాలు, దుమ్ముగా మారిపోతాయన్నారు. విశ్రాంత హెచ్ఎం బందా ఆర్.కామేశ్వరరావు మాట్లాడుతూ గ్రహశకలాలపై అవగాహన కల్పించేందుకు సదస్సులు, ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. సదస్సు అనంతరం సర్వేశ్వర శర్మను సత్కరించారు.

ఎన్టీఆర్, కోన ప్రభాకరరావు విగ్రహాల ఏర్పాటుకు చర్యలు

యానాం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఏపీ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ దివంగత కోన ప్రభాకరరావు కాంస్య విగ్రహాలను యానాం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు యానాం రీజెన్సీ పరిశ్రమ అధినేత డాక్టర్ జీఎన్ నాయుడు చర్యలు చేపట్టారు. 1985లో యానాంలో ఏర్పాటైన రీజెన్సీ సిరామిక్స్ టైల్స్ పరిశ్రమ నిలదొక్కుకోవడానికి, ఈక్విటీ పేరిట సహకారాన్ని అందించినందుకు ఎన్టీఆర్, యానాంలో పరిశ్రమల స్థాపనకు అన్నివిధాలా తోడ్పాటు అందించిన అప్పటి గవర్నర్ కోన ప్రభాకరరావులను నిరంతరం గుర్తించుకునేందుకు విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నట్టు నాయుడు తెలిపారు. ఎంపీ హరీష్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

ఘనంగా సత్తెమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

ముమ్మిడివరం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): సీహెచ్ గున్నేపల్లిలో గ్రామదేవత శ్రీసత్తెమ్మతల్లి ఆలయ 15వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా జరిపారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఏడుకొండలవారి భజన బృందంతో భజనా కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

కొబ్బరి ఆధారిత పరిశ్రమలకు జీఎస్టీ మినహాయింపు ఇవ్వాలి

సెంట్రల్ జీఎస్టీ అదనపు చీఫ్ కమిషనర్‌ను కోరిన స్టాలిన్‌బాబు



అంబాజీపేట, జూన్ 30(ఆంధ్రజ్యోతి): కొబ్బరి ఆధారిత పరిశ్రమలకు జీఎస్టీ మినహాయింపు ఇవ్వాలని అంబాజీపేటకు చెందిన సామాజిక వేత్త నేలపూడి స్టాలిన్‌బాబు కేంద్ర జీఎస్టీ అదనపు చీఫ్‌కమిషనరు కె.ప్రశాంత్ కుమార్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఏపీ రాష్ట్రానికి చెందిన ఐఆర్ఎస్ అధికారి ప్రశాంత్‌కుమార్ ఇటీవల ఈపదవిలో నియమించినందుకు విశాఖపట్నంలో సెంట్రల్ జీఎస్టీ కార్యాలయంలో ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందిం చారు. కోనసీమ తలసరి ఆదాయం తక్కువగా ఉన్నదని నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో ఈప్రాంతానికి చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉంద న్నారు. జీఎస్టీ మినహాయింపుతో తలసరి ఆదాయం పెరిగే అవకాశం ఉంద ని వివరించారు. ఈవిషయంపై ఆయన సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తానని హామీ ఇచ్చారని స్టాలిన్‌బాబు తెలిపారు.

మురుగులమ్మ ఆలయ వార్షికోత్సవం



అంబాజీపేట, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ఇరుసుమండ గ్రామదేవత శ్రీమురుగులమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవార్కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్ని కూటమి నాయకులు కొర్లపాటి గోపి, అక్కిశెట్టి ప్రసాద్, అక్కిశెట్టి వీరవెంకట సత్యనారాయణ తదితరులు దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహించారు.

బంగారు కుటుంబానికి సహాయం



కాట్రేనికోన,జూన్ 30(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు చెయ్యేరులో పీ-4 కార్యక్రమంలో భాగంగా మడికి లక్ష్మి కుటుంబాన్ని ఎంపిక చేశారు. ఈకుటుంబాన్ని చంద్రబాబు సమక్షంలో త్సవటపల్లి నాగేంద్ర దత్తత తీసుకున్నారు. సోమవారం ఆ కుటుంబంలోని పిల్లలకు చదువు నిమిత్తం పుస్తకాలు, బాక్సులు, పెన్నులు, వాటర్ బాటిల్స్ అందించారు. స్థానిక జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ఇతర సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్వీ చలం, తహసీల్దార్ ఎంవీ సుబ్బలక్ష్మి, సర్పంచ్ చెల్లి సురేష్, టీడీపీ మండల అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు, త్సవటపల్లి బీవీవీ నారాయణస్వామి, ఎంపీటీసీ గుత్తుల సూర్యమహాలక్ష్మి, నంద్యాల వెంకన్నబాబు, నామన వెర్రిబాబు, త్సవటపల్లి హర్ష, ఉచ్చుల నారాయణ, జి.శ్రీనివాస్, బొక్కా శ్రీను, గిడ్డి చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేస్తున్న మధ్యాహ్న భోజన పథక యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యవేణి

ముమ్మిడివరం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యవేణి డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజనం కార్మికులకు రాజకీయ వేధింపులు ఎక్కువైపోతున్నాయని, తక్షణం వేధింపులు ఆపాలన్నారు. కనీస వేతనం అమలుచేసి ఉద్యోగభద్రత కల్పించాలన్నారు. జూలై 9న దేశ వ్యాప్తంగా చేపడుతున్న సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు కూడా పాల్గొంటారని, ఆ రోజున పాఠశాలల్లో వంటలు చేయరని ఆమె పేర్కొన్నారు. సమ్మె నోటీసును సత్యవేణి ఏడీఈవో సురేష్‌కు అందించారు. గంగారత్నం, రమణమ్మ, సూర్యనారాయణ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

రోటరీ క్లబ్‌కు అవార్డులు

మలికిపురం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): మలికిపురం రోటరీ క్లబ్ చేపట్టిన వివిధ సేవా కార్యక్రమాలకు ఆరు అవార్డులు పొందినట్టు క్లబ్ అధ్యక్షురాలు బత్తుల యూస్సీబాయి తెలిపారు. జిల్లా రోటరీ డిస్ట్రిక్ట్ అవార్డ్స్ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎం.వెంకటేశ్వరరావు, మంత్రి కందుల దుర్గేష్ చేతులమీదుగా రోటరీ విశిష్ట సేవా పురస్కారంతో ఆరు అవార్డులు అందుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు గెద్దం ఫిలిప్‌రాజు, అసిస్టెంట్ గవర్నర్ నల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

మాలలపై దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి



అమలాపురం టౌన్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): అత్తిలి మండలం అరవిల్లి గ్రామంలో మాలలపై చేసిన దాడిని నిరసిస్తూ దళిత ఐక్యవేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఐక్యవేదిక చైర్మన్ డీబీ లోక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, పోలీసు వ్యవస్థల వైఫల్యం కారణంగానే అరవిల్లి గ్రామంలో మాలమాదిగల మధ్య గొడవలు జరిగాయన్నారు. మాలలపై మాదిగలు మారణాయుధాలతో విచక్షణా రహితంగా దాడి చేశారని ఆరోపించారు. దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ జంగా బాబూరావు, కాశి రాంబోధి, ములపర్తి సత్యనారాయణ, కాశి వెంకట్రావు, సాపే బాలరవి, గెద్దం సురేష్‌బాబు, జంగా రాజేంద్ర, సరెళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

పి.గన్నవరం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని కొత్తపేట డీఎల్‌డీవో రాజేశ్వరావు అన్నారు. పి.గన్నవరం కోకోనట్ కల్యాణ మండపంలో సోమవారం జరిగిన ఎంపీడీవో కేవీ ప్రసాద్ ఉద్యోగవిరమణ కార్యక్రమానికి ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడారు. ఎంపీడీవో కేవీ ప్రసాద్ చేసిన సేవలు కొనియాడారు. అనంతరం ఎంపీడీవో ప్రసాద్, విజయలక్ష్మి దంపతులను ఎంపీపీ నాగలక్ష్మి, మండల పరిషత్ ఉద్యోగులు, కార్యదర్శులు, నాయకులు, సిబ్బంది దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆచంట ఎస్ఐ వెంకటరమణ, అయినవిల్లి ఎంపీడీవో సరోవర్, వైస్ ఎంపీపీలు చెల్లిబోయిన గంగాదేవి, పప్పుల సాయిబాబు, సర్పంచ్‌లు బొండాడ నాగమణి, పత్తిపాటి ఉమా మహేశ్వరి, పితాని చంద్రకళ, నాయకులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, సంసాని పెద్దిరాజు, వాసంశెట్టి కుమార్, శేరు శ్రీనుబాబు, సాధనాల శ్రీవెంకటసత్యనారాయణ, ఆదిమూలం సూరయ్యకాపు, అంబటి భూలక్ష్మి, యడ్ల ఏసు, తాటికాయల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'సుపరిపాలనలో తొలి అడుగు'ను విజయవంతం చేయాలి



పి.గన్నవరం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు ఈనెల2వ తేదీ నుంచి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని నియోజకవర్గ టీడీపీ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ నామన రాంబాబు పిలుపునిచ్చారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో సోమవారం జరిగిన నియోజకవర్గ స్థాయి నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బూత్ ఇంచార్జ్‌లు, యూనిట్ క్లస్టర్ ఇంచార్జ్‌లు, మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు, కేఎస్ఎస్ సభ్యులు బాధ్యతగా ప్రతి ఇంటిని సందర్శించి ఏడాదిలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ సుభాన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, సత్తిబాబురాజు, సంసాని పెద్దిరాజు, ఆరుమల్లి లాల్‌బాబు, బొండాడ నాగమణి, సుధా బాబ్జి, శేరు శ్రీనుబాబు, అంబటి భూలక్ష్మి, నాగాబత్తుల సుబ్బారావు, పులపర్తి చినవెంకటలక్ష్మి, ప్రకాశరావు, గుత్తుల రామకృష్ణ, కుంపట్ల నాయుడు, లంకే చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

డిపోల్లో వస్తువుల ధరల పట్టిక ప్రదర్శించాలి



అమలాపురం రూరల్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఏపీఎస్ ఆర్టీసీకి సంబంధించిన డిపోల్లోని దుకాణ సముదాయాల్లో ప్రయాణికులకు కనపడే విధంగా వస్తువుల ధరల పట్టికను ప్రదర్శించాలని ఏపీఎస్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఎస్టీపీ రాఘవకుమార్ జిల్లాలోని డిపో మేనేజర్లను ఆదేశించారు. జిల్లా కన్స్యూమర్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ధరల పట్టికతో పాటు నాణ్యమైన పదార్థాలను ఎమ్మార్పీకి మించకుండా అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యాలు కలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోండి

దివ్యాంగులకు కలెక్టర్ మహేష్‌కుమార్, ఎమ్మెల్యే సత్యానందరావు హితవు



జడ్పీ బాలికల పాఠశాలలో దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

రావులపాలెం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందిస్తున్న పరికరాలు, సౌకర్యాలను దివ్యాంగులు వినియోగించుకుని ఉన్నతస్థితికి చేరాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం జడ్పీ బాలికల పాఠశాలలో సోమవారం దివ్యాంగులకు పరికరాల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహేష్‌కుమార్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, టీడీపీ అనపర్తి నియోజకవర్గ పరిశీలకులు ఆకుల రామకృష్ణ, ఆర్డీవో పి.శ్రీకర్, ఆలింకో సహాయ సంచాలకులు సునీత, సాయికుమార్, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఏడీఏ వై.రాజులతో కలిసి దివ్యాంగులకు పరికరాలు అందచేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ లిమ్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఆలింకో) సేవలను దివ్యాంగులు సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. నియోజకవర్గపరిధిలో 417 మంది దివ్యాంగులకు 630 ఉపకరణాలు రూ.68.21 లక్షలతో అందించామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఈ.మహేశ్వరరావు, తహశీల్దారు ముక్తేశ్వరరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఎమ్మెల్యే బండారు పరామర్శ

ఆలమూరు, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ ఎస్.బ్లెసన్‌జీవన్ కుటుంబ సభ్యులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరామర్శించారు. ఆలమూరులో సోమవారం బాధిత ఇంటి వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. రేషన్ కార్డు, ఇళ్ల స్థలం ఇప్పించాలని బాధిత కుటుంబీకులు కోరగా, తహశీల్దార్ ప్రకాష్‌బాబుతో చర్చించి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్, రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్, తహశీల్దార్ ప్రకాష్‌బాబు, ఆలమూరు ఏఎస్ఐ సూర్యచంద్రరావు, టీడీపీ మండల అధ్యక్షుడు ఈదల నల్లబాబుతోపాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బండారు



వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో అష్టోత్తర పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

వాడపల్లి ఆదాయం రూ.6.55 లక్షలు

ఆత్రేయపురం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి సోమవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీనెలకొంది. నోము ఆచరించిన భక్తులు అష్టోత్తర పూజలు, నిత్య కల్యాణాలు జరిపారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు అన్న ప్రసాదంలో పాల్గొన్నారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.6,55,451 వచ్చినట్టు ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

సీఎంఆర్ సొమ్ము వెంటనే విడుదల చేయరూ..

కె.గంగవరం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): రబీ సీజన్‌లో రైతులు సీఎంఆర్ ద్వారా విక్రయించిన ధాన్యం సొమ్ములను వెంటనే విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ధాన్యం విక్రయించి సుమారు 50 రోజులు గడుస్తున్నా రైతుల ఖాతాలకు సొమ్ము జమకాలేదన్నారు. దీనితో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. రైతులు ఖరీఫ్ పంటకు పెట్టుబడులు పెట్టుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. తహశీల్దార్ శ్రీరామ్ ప్రసాద్‌కు వారు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కిసాన్‌మోర్చా నాయకులు గుర్రాల సత్యనారాయణ, నున్న సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి చంద్రరావు, నలాది శేఖర్, అవసరాల రమణమూర్తి, ఏ.నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

వరదలపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

కె.గంగవరం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): వరదలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో ఎన్.శ్రీనివాసు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వరదలపై మండల స్థాయి అధికారులతో ఆయన సమీక్ష జరిపారు. గోదావరి పరివాహక ప్రాంతం ఎక్కువగా ఉన్న మండలం కావడంతో ఎప్పుడు వరదలు వచ్చినా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు ముంపు బారినపడే అవకాశం ఉన్నందున గ్రామాల్లోని కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో తహశీల్దార్ శ్రీరామ్ ప్రసాద్, రామచంద్రపురం సీఐ యం.వెంకట నారాయణ, రామచంద్రపురం ఎస్ఐ నాగేశ్వరరావు, పామర్రు ఎస్ఐ ఎస్.కె. జానీ బాషా, పలువురు అధికారులు పాల్గొన్నారు.



రాయవరం మండలం వెదురుపాక పాఠశాలలో షూస్ పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు షూస్ పంపిణీ

రాయవరం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెదురుపాక మోడల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర షూస్‌ను ఎంఈవో వై.సూర్యనారాయణ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అప్పారావు, సురేష్, అర్జునుడు పాల్గొన్నారు.

యూనిఫామ్స్ పంపిణీ

ఆత్రేయపురం, (ఆంధ్రజ్యోతి): ఆత్రేయపురం మండలంలోని 17 గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం ద్వారా ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫాం, షూలను విద్యార్థులకు అందించారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న యూనిఫాం, షూలను మెర్లపాలెం ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ మెర్ల రాము చేతులు మీదుగా పంపిణీ చేపట్టారు. వివిధ పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్‌లు పంపిణీ చేశారు.



ఆత్రేయపురం: మెర్లపాలెం పాఠశాలలో విద్యార్థికి యూనిఫాం పంపిణీ చేస్తున్న దృశ్యం

ఎంపీడీవో రాజుకు సత్కారం

ఆలమూరు, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ఇటీవల యోగా నిర్వహణలో బెస్ట్ అవార్డును పొందిన ఆలమూరు ఎంపీడీవో ఎ.రాజును మండల ఉద్యోగులు సోమవారం సత్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన సేవలను వక్తలు కొనియాడారు. అనంతరం పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో మోహర్‌ప్రకాష్, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ పథకం ఏపీవో అరుణకుమారి తోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

మండపేట

• కొత్తపేట • మండపేట • రామచంద్రపురం

రోటరీ క్లబ్‌కు అవార్డులు

మలికిపురం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): మలికిపురం రోటరీ క్లబ్ చేపట్టిన వివిధ సేవలకు ఆరు అవార్డులు పొందినట్టు క్లబ్ అధ్యక్షురాలు బి.ఝాన్సీబాయి తెలిపారు. జిల్లా రోటరీ డిస్ట్రిక్ట్ అవార్డ్స్ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎం.వెంకటేశ్వరరావు, మంత్రి దుర్గేష్ చేతులమీదుగా అవార్డులు అందుకున్నట్టు తెలిపారు.

ఆక్రమణలు పెరిగిపోతున్నా పట్టదా?

• వాడివేడిగా మండపేట మున్సిపల్ సమావేశం
• పలు అంశాలపై సభ్యుల నిలదీత • నీళ్లు నమిలిన అధికారులు

మండపేట, జూన్, 30(ఆంధ్రజ్యోతి): మండపేట మున్సిపల్ సమావేశం చైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి అధ్యక్షతన సోమవారం వాడివేడిగా సాగింది. సమావేశంలో పలు అంశాలను సభ్యులు లేవనెత్తారు. పట్టణంలో శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంకు మరమ్మతులు ఎప్పట్లో పూర్తి చేస్తారంటూ కౌన్సిల్ ఎక్స్ అఫీషియల్ సభ్యులతో పాటు, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఇంజనీరింగ్ అధికారులను నిలదీశారు. పాత వాటర్ ట్యాంకు మరమ్మతులను వచ్చేనెల 25కల్లా పూర్తి చేస్తామని మున్సిపల్ డీఈ శ్రీనివాస్ బదులిచ్చారు. మరో రెండు ట్యాంకులు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. పట్టణంలో ఆక్రమణలు పెరిగిపోయాయని ప్రణాళిక విభాగం ఏమి చేస్తోందంటూ టీడీపీ కౌన్సిలర్ చుండ్రు చినసుబ్బారావు చౌదరి ధ్వజమెత్తారు. పట్టణంలో సర్వే చేసిన అనంతరం ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ రంగారావు బదులిచ్చారు. మహిళల కోసం ఏర్పాటు చేసే పింక్ ట్యాంకు ఏర్పాటు చేయటం పట్ల టీడీపీ కౌన్సిలర్ కాళ్లకూరి స్వరాజ్యభవాని హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలో రహదారుల శుభ్రతకు స్వీపింగ్ మిషన్ అవసరమని అజెండాలో దీన్ని ఆమోదించాలని పలువురు కోరారు. దీనికి సభ్యులతోపాటు ఎమ్మెల్యే వేగుళ్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. అదే విధంగా పలు అంశాలను కౌన్సిల్‌లో ఆమోదించారు. సమావేశంలో కమిషనర్ రంగారావు, డీఈఈ శ్రీనివాస్, పలుశాఖల అధికారులు, కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.





మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేగుళ్ల. చిత్రంలో చైర్‌పర్సన్ రాణి

నిధులు దుర్వినియోగం కాకుండా
చర్యలు తీసుకోవాలి

రాయవరం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): సోమేశ్వరం గ్రామంలో పంచాయతీ డ్రైనేజీ సిల్ట్ తొలగింపులో మొక్కుబడిగా పనులు చేసి సుమారు 6 లక్షల బిల్లులు డ్రా చేసేందుకు యత్నిస్తున్నారని టీడీపీ అమలాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ వైఆర్కే పరమహంస ఆరోపించారు. గ్రామం లో జరిగిన ఆయా పనులపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం సోమేశ్వరంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో వాటి పనులు నిర్వహించిన కాంట్రాక్టరు, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది, పాలకవర్గం యత్నిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై విచారణ జరిపి పంచాయతీ నిధులు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ జిల్లా అధికారికి, ఆర్డీవోకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.



రామ్మోహన్‌రావు దంపతులను సన్మానిస్తున్న ఎంపీపీ నాగమణి తదితరులు

చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

కె.గంగవరం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు పదవీ కాలంలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని టీడీపీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం, ఎంపీపీ పంపన నాగమణి తదితరులు అన్నారు. సోమవారం కూళ్ల ఉన్నత పాఠశాలలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన చిట్టూరి రామ్మోహన్‌రావుకు వీడ్కోలు సభ నిర్వహించారు. దీనికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ఆయన్ను సన్మానించారు. సర్పంచ్ చిల్లే నాగేశ్వరరావు, ఎంఈవో ఏ.నాగరాజు, ఎంఈవో2 చోడిశెట్టి ఆంజనేయులు తదితరులు రామ్మోహన్ దంపతులను సన్మానించారు.

దుకాణాల్లో దొంగల హల్‌చల్

మండపేట, జూన్ 30(ఆంధ్రజ్యోతి): పట్టణ బస్టాండ్‌కు కూతవేటు దూరంలో వున్న రెండు దుకాణాల్లో దొంగలు బీభత్సం సృష్టించారు. సోమవారం తెల్లవారుజామున కారులో వచ్చిన దొంగలు దుకాణాల వద్ద వున్న సీసీ కెమెరాలను ధ్వంసం చేసి వాటి షట్టర్‌లను బద్దలుగొట్టి చోరీకి పాల్పడ్డారు. శ్రీనివాస మెడికల్ షాప్‌తోపాటు పక్కనే వున్న బాలాజీ మొబైల్ షాపులో దొంగలు పడి దోచుకున్నారు. నగదుతో పాటు, ల్యాప్‌ట్యాప్, సెల్‌ఫోన్‌లను దోచుకుపోయారని వ్యాపారులు తెలిపారు. వారిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై క్లూస్‌టీం సభ్యుల బృందం సోమవారం చోరీకి గురైన దుకాణాలను పరిశీలించింది. చోరీ ఘటనతో పలువురు వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.



శక్తియాప్‌పై అవగాహన కల్పిస్తున్న కొత్తపేట డీఎస్పీ మురళీమోహన్

మహిళలకు శక్తి యాప్ శ్రీరామరక్ష

కొత్తపేట, జూన్ 30(ఆంధ్రజ్యోతి): మహిళలు, పిల్లల రక్షణకు ప్రభుత్వం తీసుకువచ్చిన శక్తియాప్‌ను వినియోగించుకోవాలని కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ కోరారు. సోమవారం స్థానిక వీకేవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శక్తియాప్‌పై అవగాహన, డ్రగ్స్ నిరోధంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శక్తియాప్ ఉపయోగం, దాని ద్వారా పొందే రక్షణ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఉత్తమ సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో రావులపాలెం సీఐ విద్యాసాగర్, కొత్తపేట ఎస్ఐ జి.సురేంద్ర, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి.రమాదేవి, అధ్యాపకులు, పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనపై ఇంటింట ప్రచారానికి సిద్ధంకావాలి

రామచంద్రపురం(ద్రాక్షారామ), జూన్ 30 (ఆంధ్రజ్యోతి): కూటమి ఏడాది పాలనపై ఇంటింట ప్రచారానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని టీడీపీ నేత వాసంశెట్టి సత్యం కోరారు. రామచంద్రపురం పట్టణ టీడీపీ కార్యాలయంలో కార్యకర్తల మండల సమావేశం జరిగింది. సమావేశంలో సత్యం మాట్లాడుతూ కూటమి సుపరిపాలన ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని కోరారు. నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు కాకినాడ రామారావు మాట్లాడుతూ జులై 2వ తేదీ నుంచి జరిగే ఇంటింట ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పెంకె సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కొత్తపల్లి శ్రీను, 25 గ్రామ కమిటీలు, 14 యూనిట్లు, 79 బూత్‌లు, 6 క్లస్టర్ కమిటీలను ఏకగ్రీవంగా నియమించారు. ఎన్నికైన కమిటీలను సభకు పరిచయం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న వాసంశెట్టి సత్యం

వసతిగృహం తనిఖీ

ద్రాక్షారామ, జూన్ 30(ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం మండలం ఆదివారపుపేట అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల వసతి గృహాన్ని సోమవారం మలేరియా జిల్లా అధికారి నక్కా వెంకటేశ్వరరావు తనిఖీ చేశారు. వసతిగృహం పరిసరాలను ఆయన పరిశీలించారు. సబ్ యూనిట్ అధికారి వై.నాగబాబు ఆధ్వర్యంలో వసతిగృహంలో దోమల బెడద లేకుండా పిచికారీ చేయించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, డార్మిటరీ గదులకు దోమ తెరలు ఉపయోగించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో యూనిట్ అధికారి రాజబాబు, పీహెచ్‌సీ ఏఎన్ఎం, ఎంపీహెచ్ఏ, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వసతిగృహంలో దోమల మందు పిచికారీ చేస్తున్న దృశ్యం



సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేస్తున్న మున్సిపల్ ఒప్పంద కార్మికులు

కొనసాగుతున్న మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె

మండపేట, జూన్ 30(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న సమ్మె సోమవారం 31వ రోజుకు చేరింది. మండపేట మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై పశువుల దాణా పంపిణీ

కె.గంగవరం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): పాడి రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కూటమి నాయకులు రాయపురెడ్డి విశ్వేశ్వర సీతారామయ్య(బాబు), సాపిరెడ్డి దొరబాబు అన్నారు. సోమవారం యర్రపోతవరం గ్రామంలో రాయితీపై ప్రభుత్వం మంజూరు చేసిన దాణాను పాడి రైతులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పిల్లి రాంబాబు, డాక్టర్ సురేష్ బాబు, పాడి రైతులు పాల్గొన్నారు.



యర్రపోతవరంలో దాణా పంపిణీ చేస్తున్న దృశ్యం



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న సత్యం

బాధితుడికి ముఖ్యమంత్రి సహాయనిధి
చెక్కు అందజేత

కె.గంగవరం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): కూళ్ల గ్రామంలో పల్లి భాస్కరరావుకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరవగా, సోమవారం టీడీపీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం చెక్కును అందజేశారు. ఇటీవల బాధితుడు అనారోగ్యం బారినపడ్డారు. ఈ విషయాన్ని కూటమి నాయకులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.42,193 మంజూరు చేయించారు. సోమవారం కూళ్ల గ్రామంలో టీడీపీ శ్రేణులు బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు చిట్టూరి సుబ్బారావు, దామినేని శ్రీనివాసు, మరివాడ సూరిబాబు, కుంచే చిన్న తదితరులు పాల్గొన్నారు.

సత్తెమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

ముమ్మిడివరం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): సీహెచ్ గున్నేపల్లిలో గ్రామదేవత శ్రీసత్తెమ్మ తల్లి ఆలయ 15వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా జరిపారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భారీ అన్నసమారాధన నిర్వహించారు.

మురుగుకాలువలో జంతు కళేబరాలు

ద్రాక్షారామ, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామ మార్కెట్ నుంచి వెళుతున్న మురుగు కాలువలోకి కొంతమంది జంతు కళేబరాలు పడేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా మార్కెట్‌లో విక్రయించేందుకు తీసుకు వచ్చిన మేకల్లో మృతి చెందిన మేకలు, గొర్రెలను మురుగు కాలువలో వేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో అక్కడి నుంచి వచ్చే దుర్గంధాన్ని భరించలేకపోతున్నా మని వారు ఆరోపిస్తున్నారు. మురుగుకాలువలు శుభ్రం చేయడానికి ఆక్రమణలు అడ్డుకావడంతో మరింత దారుణ పరిస్థితి నెలకొందని వ్యాఖ్యానిస్తున్నారు. వాటిని పడేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వాహన దారులు, స్థానికులు కోరుతున్నారు.



మురుగుకాలువలో పడేసిన జంతు కళేబరాలు



ఆత్రేయపురం మండలం పేరవరం వద్ద నేలకొరిగిన చెట్టు

చెట్టుపడిపోయినా పట్టించుకోరా..?

ఆత్రేయపురం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ఇటీవల పలుచోట్ల గాలులు, వర్షాల కారణంగా రోడ్డు వెంబడి వృక్షాలు పడిపోతున్నాయి. అమలాపురం-బొబ్బర్లంక ఆర్‌అండ్‌బీ రహదారి వెంబడి భారీ వృక్షాల కొమ్మలు విరిగిపోయి ప్రయాణికులను ఇబ్బందులను గురి చేస్తున్నాయి. సోమవారం పేరవరం వద్ద భారీ చెట్టుకొమ్మ విరిగిపోయి రోడ్డుకు అడ్డంగా పడింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ రాకపోకలు సాగించారు. వాహనదారుల ఇబ్బందులను గమనించిన పలువురు అతికష్టం మీద కొద్దిగా పక్కకు తొలగించారు. రాత్రి సమయంలో వాహనదారులు ప్రమాదాలబారిన పడకుండా వెంటనే దీన్ని తొలగించాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.



ప్రసన్నాంజనేయస్వామి నగరోత్సవం జరుపుతున్న దృశ్యం

ప్రసన్నాంజనేయస్వామి గ్రామోత్సవం

ద్రాక్షారామ, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామ భీమేశ్వరాలయం బాహ్య ప్రాంగణంలో ఉన్న ప్రసన్నాంజనేయస్వామికి సోమవారం రాత్రి ఉష్ట్ర వాహనంపై నగరోత్సవం జరిపారు. భీమవరానికి చెందిన కోలాట బృందం ప్రదర్శనతో నగరోత్సవం జరగ్గా, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రంగనాయకులు సేవలు ప్రశంసనీయం

ద్రాక్షారామ, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో జూనియర్ అసిస్టెంటుగా పలు సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన కామిరెడ్డి రంగనాయకులు సేవలు ప్రశంసనీయమని వక్తలు కొనియాడారు. ఉద్యోగ విరమణ చేసిన రంగనాయకులు దంపతులను ఆలయ సహాయ కమిషనర్ అల్లువెంకట దుర్గాభవానీ ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది, అర్చక పురోహితులు సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనరుతో పాటు, వేద పండితులు, పురోహితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మెప్మా ఉత్పత్తులు భేష్

మండపేట, జూన్, 30(ఆంధ్రజ్యోతి): మెప్మా ఉత్పత్తుల ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందడంతోపాటు మరో పది మందికి ఉపాధి కల్పించే అవకాశం కలుగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పి.నూకదుర్గారాణి అన్నారు. మండపేటలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మెప్మా బజార్‌ను సోమవారం ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో మెప్మా అధికారి సుజాత, మున్సిపల్ కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన మాధవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా మాధవ్ నియామకంపై హర్షం

కొత్తపేట, జూన్ 30(ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ నియామకంపై బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యానందం మాట్లాడుతూ ఆయన తండ్రి చలపతిరావు కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారని తెలిపారు.

మాల మహానాడు మండల గౌరవాధ్యక్షుడు వెంకట్రావు మృతి

కె.గంగవరం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): మాల మహానాడు మండల గౌరవాధ్యక్షుడు కోటి వెంకట్రావు సోమవారం మృతి చెందారు. ఇటీవల కిడ్నీ వ్యాధితో ఆయన బాధపడుతున్నారు. చికిత్స చేయించుకుంటూ సోమవారం మృతి చెందారు. సోమవారం వెంకట్రావు మృతదేహాన్ని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీపీ పెట్టా శ్రీనివాసరావు, కూటమి నాయకులు రవ్వా భూషణం, ఈరెళ్ల రాజు, గిడ్ల వరప్రసాద్, దున్న అన్నవరం, మొగమాటి చిట్టిరాజు, వైసీపీ నాయకులు పంపన సుబ్బారావు, కొప్పిశెట్టి లక్ష్మణ్, వాసంశెట్టి శ్యామ్, పండు గోవిందరాజు, యంటపల్లి నాని, తోకల శ్రీను తదితరులు సందర్శించి నివాళులర్పించారు.